


# విజయభాను

45వ వార్షికోత్సవం
విజయభాను



## విద్యాశాఖపై సీఎం వైఎస్ జగన్ సమీక్ష



అమరావతి: విద్యాశాఖపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో బుధవారం సమీక్ష చేపట్టారు. ఈ సమావేశానికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, విద్యాశాఖ స్పెషల్ సీఎస్ బుడితి రాజశేఖర్, మహిళా శిశు సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి ఏఆర్ అనురాధ, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్.సురేష్ కుమార్ తదితరులు హాజరయ్యారు.

నూతన విద్యా విధానానికి అనుగుణంగా స్కూళ్ల మ్యాపింగ్ చేయాలని అధికారులను సీఎం జగన్ ఆదేశించారు. సబ్జెక్టుల వారీగా బోధనా సిబ్బందిని నియమించాలన్నారు. నాడు-నేడు తర్వాత పెరిగిన పిల్లల సంఖ్యకు అనుగుణంగా వసతులు కల్పించాలన్నారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన వసతుల నిర్వహణపై ప్రత్యేక దృష్టిపెట్టాలని అధికారులను సీఎం ఆదేశించారు.

## ప్రాణాలతో రాగలిగా..
## మీ సీఎంకు కృతజ్ఞతలు : మోదీ ఆగ్రహం





చండీగఢ్: పంజాబ్‌లో చోటుచేసుకున్న భద్రతా వైఫల్యంపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ అసహనం వ్యక్తం చేశారు. భద్రతా లోపం కారణంగా మోదీ ప్రయాణిస్తున్న కాన్వాయ్.. ఫ్లైఓవర్‌పై చిక్కుకుపోయిన విషయం తెలిసిందే. దీంతో ప్రధాని తన పర్యటనను రద్దు చేసుకుని తిరిగి భఠిండా ఎయిర్‌పోర్టుకు వెళ్లిపోయారు. అక్కడ మోదీ అధికారులతో మాట్లాడుతూ.. "మీ సీఎంకు(పంజాబ్ ముఖ్యమంత్రి) కృతజ్ఞతలు. కనీసం నేను భఠిండా ఎయిర్‌పోర్టుకు ప్రాణాలతో తిరిగి రాగలిగా" అని ఆగ్రహం వ్యక్తం చేసినట్లు విమానాశ్రయ సిబ్బంది తెలిపారు. పంజాబ్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసేందుకు ప్రధాని మోదీ నేడు ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. అక్కడి నుంచి హెలికాప్టర్ ద్వారా కార్యక్రమ వేదికకు వెళ్లాల్సి ఉండగా.. వాతావరణం అనుకూలించలేదు. దీంతో రోడ్డు మార్గం ద్వారా వెళ్లాలని నిర్ణయించుకున్నారు. అయితే మోదీ ప్రయాణిస్తోన్న కాన్వాయ్ మార్గంలో ఓ ఫ్లైఓవర్ వద్ద ఆందోళనకారులు రహదారిని బ్లాక్ చేశారు. దీంతో ప్రధాని కాన్వాయ్ ట్రాఫిక్‌లో చిక్కుకుపోయింది. దాదాపు 20 నిమిషాల పాటు ఫ్లైఓవర్‌పైనే ఉన్న మోదీ.. తన పర్యటనను రద్దు చేసుకుని తిరిగి ఎయిర్‌పోర్టుకు వెళ్లిపోయారు.

అయితే ఈ ఘటనపై కేంద్ర హోంశాఖ సీరియస్ అయ్యింది. పంజాబ్ పోలీసుల నిర్లక్ష్యం కారణంగానే భద్రతాలోపం తలెత్తిందని ఆరోపించింది.

అటు భాజపా నేతలు కూడా దీనిపై మండిపడ్డారు. కాంగ్రెస్ కుట్రపూరితంగానే ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని దుయ్యబట్టారు. అయితే ఈ ఆరోపణలను కాంగ్రెస్ ఖండించింది.

## రాష్ట్రంలో ముందస్తు ఎన్నికలు ఉండవు



అమరావతి: రాష్ట్రంలో ముందస్తు ఎన్నికలకు వెళ్లే ఆలోచనలేదని ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ప్రజలు ఐదేళ్లు పాలించడానికి అధికారం ఇచ్చారని, దానిని పూర్తిగా సద్వినియోగం చేసుకుంటామన్నారు. రాష్ట్రంలో షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు జరుగుతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై చంద్రబాబు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని సజ్జల ఆరోపించారు. సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అప్పులు తెస్తోందన్నారు. ఉద్యోగుల సంక్షేమంతో పాటు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని పీఆర్సీ ఇచ్చేందుకు సీఎం జగన్ ప్రయత్నిస్తున్నారని తెలిపారు.

## వైకాపా పాలనలో రాష్ట్రం మళ్లీ కోలుకోలేని విధంగా దెబ్బతీశారు

### తెదేపా అధినేత చంద్రబాబు ఆరోపణ



అమరావతి: వైకాపా పాలనలో రాష్ట్రం మళ్లీ కోలుకోలేని విధంగా దెబ్బతీశారని తెదేపా అధినేత చంద్రబాబు ఆరోపించారు. ఈ విషయంలో సీఎం జగన్ చేసిన తప్పులను చరిత్ర మరిచిపోదన్నారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో 175 శాసనసభ, 25 లోక్‌సభ నియోజకవర్గాల ఇన్‌ఛార్జ్‌లతో ఆయన సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా సీఎం జగన్ పాలనపై విమర్శలు చేశారు. రాష్ట్ర విభజన కంటే జగన్ పాలనలో ఆంధ్రప్రదేశ్ తీవ్రంగా దెబ్బతిందని.. ఏమాత్రం అభివృద్ధి లేదని విమర్శించారు. తెదేపాతోనే అభివృద్ధి సాధ్యమని చంద్రబాబు చెప్పారు. నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగాయని.. ప్రజలు సంతోషంగా సంక్రాంతి పండగ జరుపుకోలేని పరిస్థితి నెలకొందన్నారు. పన్నులపై పన్నులు వేసి భారం మోపుతున్నారని ఆక్షేపించారు.

ఆఖరికి చెత్తపైనా పన్ను వేసే పరిస్థితికి వచ్చారని మండిపడ్డారు. రాష్ట్రం తరువాయి 7లో..

## డిఎస్‌టి శాస్త్రవేత్త గీతం సందర్శన



సాగర్‌నగర్(విజయభాను న్యూస్) : భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం (డిఎస్‌టి) శాస్త్రవేత్త డాక్టర్ జె.బి.వి.రెడ్డి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని బుధవారం సందర్శించారు. విజ్ఞాన శాస్త్ర రంగంలో ప్రస్తుత పరిశోధనల ప్రగతిని, కేంద్ర సంస్థల సహకారాన్ని గీతం పరిశోధకులు, వివిధ కళాశాలల డీన్‌లతో జరిగిన సమావేశంలో ఆయన వివరించారు. విశ్వవిద్యా లయాల ప్రగతికి పరిశోధనల అవసరాన్ని ఆయన తెలియ పరిచారు. ఈ సందర్భంగా గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ పరిశోధనలను ప్రోత్సహించడానికి గీతం విశ్వవిద్యాలయం అమలు చేస్తున్న వివిధ పథకాలను వెల్లడిం చారు. రానున్న సంవత్సరాలలో గీతం పరిశోధనా ప్రాజెక్టులపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించిందని తెలిపారు.

## తెలుగు రాష్ట్రాల్లో ఐటీ దాడుల కలకలం

INCOME TAX DEPARTMENT

హైదరాబాద్: ఏపీ, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో స్థిరాస్తి వ్యాపార సంస్థలపై ఆదాయపన్ను శాఖ దాడులు చేస్తోంది. హైదరాబాద్‌కు చెందిన రెండు సంస్థలపై 3 రాష్ట్రాల్లో సోదాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. పటాన్‌చెరులోని నవ్య డెవలపర్స్, బల్కంపేటలోని స్కందాన్షి ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్‌కు చెందిన కార్యాలయాలు, ఆ సంస్థల మేనేజింగ్ డైరెక్టర్లు, డైరెక్టర్ల ఇళ్లలో, వాటి అనుబంధ సంస్థల్లో కూడా ఐటీ బృందాలు సోదాలు నిర్వహిస్తున్నాయి. హైదరాబాద్‌లోని బల్కంపేట, పటాన్‌చెరు, బీరంగూడ, కర్నూలు, అనంతపురం, తాడిపత్రి, బెంగళూరుతో పాటు ఇతర ప్రాంతాల్లోనూ ఈ సోదాలు జరుగుతున్నట్టు ఐటీ వర్గాలు వెల్లడించాయి. సోదాలు నిర్వహిస్తున్న ప్రాంతాల దరిదాపుల్లోకి ఎవరూ రాకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉదయం నుంచి తరువాయి 2లో..




## మత్స్యకారులు సమన్వయంతో వేట సాగించాలి



- నియమ నిబంధనలు అనుసరిస్తూ వేట సాగించాలి
- సీఎం జగన్ మత్స్యకారులకు మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టే యోచనలో ఉన్నారు
- పరిపాలనా రాజధానిగా రూపాంతరం చెందుతున్న విశాఖను శాంతియుతంగా ఉంచాలి
- మత్స్య శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు

విశాఖపట్నం ( విజయభాను న్యూస్) : విశాఖ జిల్లా మత్స్యకారులు సమన్వయంతో చేపల వేట సాగించుకోవాలని రాష్ట్ర మత్స్య శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు మత్స్యకారులకు విజ్ఞప్తి చేశారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ పోలీస్ కమిషనర్ లతో కలిసి మత్స్యకారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చట్ట పరిధిలో నియమ నిబంధనలను అనుసరిస్తూ అందరికీ ఆమోదయోగ్యమైన ఈ విధంగా మత్స్యకారుల అందరూ జీవనానికి ఆధారమైన వేటను కొనసాగించవలసిందిగా మంత్రి కోరారు. ఇంత కాలం నుండి లేని పొరపొచ్చాలు ఇప్పుడే ఎందుకు వచ్చాయో ఆలోచించాలన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలను చేపట్టాలని, వారికి మరిన్ని సంక్షేమ పథకాలు తెచ్చేందుకు ఆలోచన చేస్తున్నారన్నారు. రాష్ట్ర కేంద్ర తరువాయి 2లో..

# ఘనంగా సావిత్రి భాయిా పూలే 190 వ జయంతి వేడుకలు



గాజువాక (విజయభాను న్యూస్ ): యు టి ఎఫ్ పెదగంట్యాడ మండల సహాధ్యక్షురాలు వంగా రామలక్ష్మి ఆధ్వర్యంలో జెడ్ పి హెచ్ ఎస్ ఇస్లాంపేటలో బుధవారం జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా హెచ్ ఎం అప్పలరాజు, స్టాఫ్ సెక్రటరీ హాక్ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా వంగారామలక్ష్మి మాట్లాడుతూ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయీ పూలే చేసిన కృషి వల్లనే ఈ రోజు స్త్రీలు పురోగతి సాధిస్తున్నారని, మహిళలు ముందంజలో ఉన్నారని కొనియాడారు. ఎన్నో కష్టాలకు ఓర్చి స్త్రీ విద్య అమలు కోసం కృషి చేశారని అన్నారు. ప్రతీ మహిళా సావిత్రి భాయీకి రుణ పడి ఉన్నారని, ఆమెను ఆదర్శంగా గా తీసుకొని,మహిళా టీచర్స్ గా మనం క్లాస్ రూమ్ లో బాగాపాఠాలు చెబితే సరిపోదు, విద్యా వ్యవస్థను దెబ్బదీసే ప్రభుత్వ జీవో లకు వ్యతిరేకంగా పోరాడి విద్యా వ్యవస్థను కాపాడుకోవాల్సిన భాద్యత మన అందరిపైన ఉందని తెలియజేసారు. ముందుగా మండల మహిళా విభాగం వారు సావిత్రి భాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రూత్ సబ్బాత్, దీనకల, రమాదేవి,సబిరా,పార్వతి, సుధారాణి, స్వరూప,ప్రశాంతి,సజీధ, ఆశాలత,తబస్సుమ్ పాల్గొన్నారు.

# 58వవార్డ్ లో కోవిడ్ వాక్సినేషన్



ములగాడ : (విజయభాను న్యూస్): ప్రభుత్వ ఆదేశాల మేరకు 58వ వార్డ్ లో 15 సంవత్సరాల నుంచి 18 ఏళ్ల వయసు గల యువతి, యువకులకు వ్యాక్సినేషన్ ప్రక్రియ రెండు రోజులుగా కొనసాగుతుంది. శ్రీ హరిపురంలోని జీవీఎంసీ హై స్కూల్ లో వ్యాక్సినేషన్ ప్రక్రియను 58వ వార్డ్ కార్పొరేటర్ గులిగిందల లావణ్య పర్యవేక్షించారు. కార్యక్రమంలో స్కూల్ హెడ్ మాస్టర్ నాగభూషణం, ప్రకాష్ రావు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## 13వ రోజు మ్యాచ్ రన్నరగా నిలిచిన 46వవార్డు సింగమాంబ లేవన్స్

**- 46 వార్డు సింగమాంబలేవన్స్ పోల్ ఫైనల్ లోకి తలపడుతుంది**



తాటిచెట్ల పాలెం (విజయభాను న్యూస్) : పోర్టు స్టేడియం గ్రౌండ్లో జరుగుతున్న జగనన్న క్రికెట్ టోర్నమెంట్ వై.యస్.ఆర్ కప్-2021 క్రికెట్ మ్యాచ్ 46వార్డు పోల్ నుంచీ ఉత్తరనియోజకవర్గం నుండీ ఫైనల్ మ్యాచ్ లో తలపడిన 46,వార్డు సింగమాంబలేవన్స్ మరియు 42 వార్డు తలపడ్డాయి 46 వార్డు సింగమాంబ లేవన్స్ రన్నర్స్ గా నిలిచింది ఆనంతరం జీవిఎంసి డిప్యూటిమేయర్ కటుమూరి సతీష్ తన సోంతనిధులతో క్రికెట్ ప్లేయర్స్ కి క్రికేట్ కిట్స్ 46 వార్డు సింగమాంబ లేవన్స్ కి విశాఖ ఉత్తరనియోజకవర్గం సమన్వయకర్త ,నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు చేతులుమిదగా ప్లేయర్స్ కి కీట్స్ ఇవ్వడంజరిగింది ఆనందరం ప్లేయర్స్ ని అభినందించారు ఈ కార్యక్రమంలో విజయకుమార్ ,స్టిఫన్ , విజయమోహన్ , శీలం లక్షణ్ ప్లేయర్స్ పాల్గోన్నారు.

# పాకలపాడులో గోమాతకు పూజలు



గోమాతను ఊరేగిస్తున్న దృశ్యం

గొలుగొండ (విజయభాను న్యూస్) : గ్రామాల్లో సంక్రాంతి శోభ సంతరించుకుంది. సంక్రాంతి పండగ ఉత్సవాల సందర్భంగా తెల్లవారుజామున మూడు గంటల సమయంలో జైశ్రీరామ్ అంటూ గ్రామంలో ప్రతి ఒక్కరు వీధిలోని గోమాతతో వీధులన్నీ తిరుగుతున్నారు. ఈ కార్యక్రమానికి పాకలపాడు గ్రామం నుండి గోమాతతో అక్కడ నుండి భక్తులు వందమంది మా పుత్తడి గైరంపేట గ్రామం వచ్చి ప్రతి వీధులన్నీ తిరుగుతూ గోమాత దర్శనాన్ని కల్పించారు. పుత్తడిగైరంపేట సర్పంచ్ పత్తి రమణ ఆధ్వర్యంలో గోమాత కు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మొదటి పేజీ తరువాయి

# మత్స్యకారులు సమన్వయంతో వేట సాగించాలి



ప్రభుత్వ అధికారుల తో టెక్నికల్ కమిటీని వేశామని మెరైన్ ఫిషరీస్ రెగ్యులర్ యాక్ట్ ప్రకారం బోట్లు ఉన్నవారందరూ వేట సాగించడానికి, వలలకు సంబంధించి కూడా లైసెన్సులు పొందాలని చెప్పారు. రాష్ట్ర పరిపాలన రాజధాని గా రూపొందే విశాఖను గతం వలె శాంతియుతంగా ఉంచాలన్నారు. పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ఇబ్బందులను అధికారులకు చెప్పాలి అంతేగాని చట్టాన్ని చేతుల్లోకి తీసుకోరాదన్నారు. పికెటింగ్ కొనసాగు తుందని, మెరైన్, లోకల్ పోలీసులు సమన్వయంతో పహారా కాయాలి అన్నారు హింస దేనికీ పరిష్కారం కాదని చర్చల ద్వారానే పరిష్కరించుకోవాలని సూచించారు. మత్స్యశాఖ కమిషనర్ కె.కన్నబాబు మాట్లాడుతూ చేపలను వేటాడే విధానం పైననే చట్టంలో వుంటుందని, వలల వాడకం, బోట్ల రకాలు పై చట్టం వివరించలేదని తెలిపారు. 8కి.మీ. లలో వేట చేసే విధాన్ని మాత్రమే వివరించారని, పెద్ద కన్నులున్న వలలను 8 కి.మీ. తరువాత ఉపయోగించాలని చట్టంలో వున్నదని చెప్పారు. మత్స్య సంపద ఉత్పత్తికి నష్టం జరుగకూడదని అంతర్జాతీయంగా నిబంధనలు వున్నాయని వివరించారు. అధికారులు చట్టాలను అమలు చేయవలసి వుంటుందన్నారు.

అంతకు ముందు జిల్లా కలెక్టర్ డా. ఏ. మల్లికార్జున మాట్లాడుతూ మత్స్యకార చట్టాలను హైకోర్టు ఆదేశాలను అందరూ తూచా తప్పక పాటించాలి అన్నారు. వేటకు వెళ్లే వారందరూ లైసెన్సు తీసుకోవాలని అన్నారు. నష్టపోతున్న మత్స్యకారులకు జీవనోపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. పోలీస్ కమిషనర్ మనీష్ కుమార్ సిన్హా మాట్లాడుతూ బోట్లు అన్నింటికీ ట్రాన్స్పాండర్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. నాలుగు లేక ఐదు రోజులు 145 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. మత్స్యకార నాయకులు మాట్లాడుతూ తమ తమ వాదనలకు వినిపిస్తూ మత్స్యకారుల మధ్య తలెత్తిన సమస్యపై మంత్రులు సూచించిన ప్రకారం నడచుకునేందుకు అందరూ సమ్మతించారు. ఈ సమావేశంలో డి.ఐ.జి. రంగారావు, వి.ఎం.ఆర్.డి.ఏ. ఛైర్ పర్సన్ అక్కరమాని విజయనిర్మల, ఫిషరీస్ కార్పొరేషన్ ఛైర్మన్ కోలా గురువులు, ఆర్డీవో కె.పెంచల కిషోర్, జె.డి.ఫిషరీస్ లక్ష్మణరావు, మత్స్యకార నాయకులు కొండబాబు, గురునాధ్, తెడ్డుగోవింద, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో ఐటీ దాడుల కలకలం

కొనసాగుతున్న దాడుల్లో ఆయా సంస్థలకు చెందిన అన్ని రకాల డాక్యుమెంట్లు పరిశీలిస్తున్నారు. ఆయా సంస్థలు ఇప్పటి వరకు ఎన్ని ప్రాజెక్టులు పూర్తి చేశాయి, కొనసాగుతున్న ప్రాజెక్టులు ఎన్ని, భవిష్యత్‌లో చేపట్టబోయే ప్రాజెక్టుల వివరాలను అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఆయా సంస్థల వాస్తవ టర్నోవర్‌కు, పన్నుల చెల్లింపునకు మధ్య వ్యత్యాసాలు ఉండటంతో ... వాస్తవ పరిస్థితులను తెలుసుకునేందుకే తాము సోదాలు నిర్వహిస్తున్నట్టు ఐటీశాఖ వర్గాలు వెల్లడించాయి.

# స్వచ్ఛతలో ఆదర్శ కార్పొరేషన్ గా తీర్చిదిద్దుతా

**- జీవీఎంసీ కమిషనర్ లక్ష్మీశ**




గాజువాక:(విజయభాను న్యూస్ ): విశాఖ నగరాన్ని స్వచ్ఛతలో ఆదర్శ కార్పొరేషన్ గా తీర్చిదిద్దుతానని జీవీఎంసీ కమిషనర్ లక్ష్మీషా తెలిపారు. 74 వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీ రెడ్డి విజ్ఞప్తి మేరకు కమిషనర్ బుధవారం వార్డులో సుడిగాలి పర్యటన చేశారు. చాకలి వీధి, క్వారీ రోడ్డు, దయాల్ నగర్ లో సమస్యలనుకమిషనర్ కు కార్పొరేటర్ వంశీ రెడ్డి వివరించారు.ఈ సందర్భంగా బీసీ హాస్టల్ లో పలు చోట్ల మొక్కలు నాటారు,స్వచ్ఛతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.అనంతరం కమిషనర్ మాట్లాడుతూ జీవీఎంసీ పాలవర్గంలో ఉన్న కార్పొరేటర్లంతా ఆయా వార్డుల్లోని సమస్యలపై పూర్తి అవగాహనతో కౌన్సిల్ లో మాట్లాడుతున్నారని చెప్పారు.74వ వార్డులో ప్రధాన సమస్యలపై వంశీ రెడ్డి అనేక పర్యాయాలు తన దృష్టికి తీసుకువచ్చారని వివరించారు.అనుకున్న పని జరగాలనే పట్టుదల ఉంటే అది ఆచరణ సాధ్యం అవుతుంది అన్నారు.వార్డులో ప్రతి సమస్యలను చూశానని వాటన్నింటినీ సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.తడి చెత్త,పొడి చెత్త వేర్వేరుగా పారిశుధ్య సిబ్బందికి అందజేసి సహకరించాలని కోరారు.ప్లాస్టిక్ కవర్లు వినియోగించవద్దనిప్రజలకు సూచించారు.గెడ్డలు,కాలువల్లోని పూడికను ఎప్పటికప్పుడు తీసేలా చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్ కు ఆదేశించారు. అనంతరం కమిషనర్ లక్ష్మీ షా ను కార్పొరేటర్ వంశీ రెడ్డి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమం లో జోనల్ కమీషనర్ శ్రీధర్, టౌన్ ప్లానింగ్ ఏసిపి మూర్తి, టీపీవో వినయ్ ప్రసాద్, టీపీఎస్ జనార్దన్,సి ఓ సూర్యనారాయణ, సానిటరీ ఇన్స్పెక్టర్ సీతారామ్, అధికారులు, సచివాలయం సిబ్బంది,వాలంటీరులు,వార్డు వైసీపీ నాయకులు, కార్యకర్తలు,పారిశుద్ధ కార్మికులు, పాల్గొన్నారు.

# 48వ వార్డ్ సమస్యలపై రాజ్యసభ సభ్యులు నరసింహారావు సమక్షంలో కమిషనర్ కు వినతి అందజేత



కంచరపాలెం (విజయభాను న్యూస్) : రాజ్యసభ ఎంపీ జీవీఎల్ నరసింహారావు రెండు రోజుల విశాఖ పర్యటనలో భాగంగా పోర్టు గెస్ట్ హౌస్ లో జీవీఎంసీ కమిషనర్ తో ఏర్పాటుచేసిన సమావేశంలో ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీవీఎన్ మాధవ్, జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి,విశాఖ జిల్లా ఉపాధ్యక్షులు గంకల అప్పారావు ఆధ్వర్యంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం 48వ వార్డు భారతీయ జనతా పార్టీ కార్పొరేటర్,జీవీఎంసీ బీజేపీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు సమక్షంలో జీవీఎంసీ కమిషనర్ లక్ష్మి షా కు బుధవారం నాడు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఈ సందర్భంగా వార్డులో సమస్యల పై వినతి పత్రం అందజేశారు.ఇందిరానగర్ -3,4,5 ప్రాంతాలలో,శ్రీనివాస్ నగర్, బాపూజీ నగర్, మహాత్మ గాంధీ నగర్, జవహర్ లాల్ నగర్ ప్రాంతాలలో నూతన కమ్యూనిటీ హల్ నిర్మాణం కోసం వినతి పత్రం అందజేశారు.వార్డులో గల సంక్షేమం పట్ల అభివృద్ధి అవసరమని కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలనీ అన్నారు.కొండవాలు ప్రాంతాలు ప్రజలు అత్యవసర పరిస్థితులు పరిగణలోకి తీసుకోవాలని అభ్యర్థించారు.కొన్ని కమ్యూనిటీ హాల్ శిథిలావస్తకు చేరిందని వెంటనే కొత్తవి కేటాయించాలని కోరారు.ఈ సందర్భంగా కమీషనర్ సానుకూలంగా స్పందించినట్లు గంకల కవిత అప్పారావు తెలిపారు.వార్డ్ సమస్యలపై ప్రత్యేక వినతి అందజేసిన రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు కు గంకల కవిత అప్పారావు అభినందనలు తెలిపి వార్డ్ ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు శివాజీ రాజా బహదూర్,కెవిఎస్ఎన్ ప్రసాద్ జిల్లా కార్యదర్శి ధానేష్ గాజువాక కోఆర్డినేటర్ కరణం రెడ్డి నరసింహారావు ఆర్టిఐ సెల్ వెంగమాంబ శ్రీనివాస్ మొదలగు వారు పాల్గొన్నారు.




# ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అండ్ రిపోర్టర్స్ యూనియన్ విశాఖ జిల్లా క్యాలండర్ ఆవిష్కరణ



మాధవధార (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అండ్ రిపోర్టర్స్ యూనియన్ విశాఖ జిల్లా క్యాలండర్ ను యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు చొప్పారపు సాంబశివనాయుడు ఆవిష్కరించారు. మాధవధారలోని శ్రీ మాధవ స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సాంబశివనాయుడు ముఖ్య అతిధిగా హాజరై క్యాలండర్ రూపొందించిన జిల్లా కార్యవర్గాన్ని అభినందించారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర సలహాదారు కాకుమాను వెంకట వేణు, జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నేమాల హేమసుందరరావు, డాక్టర్ హనుమంతు లక్ష్మణరావు, ఉపాధ్యక్షులు సీపాన రామ్ ప్రసాద్, కోశాధికారి గొండు అచ్యుతరావు పాల్గొన్నారు.

# కనకమహాలక్ష్మికి రూ.4 కోట్ల ఆదాయం

## ఫిబ్రవరి నుండి సహస్ర తులసి పూజ, ఆయుష్హు హెూమం మొదలు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో మార్గశిరమాసోత్సవములు అన్ని ప్రభుత్వ శాఖలు, అందరి సహకారంతో విజయవంతమాయ్యాయని, అమ్మవారి దేవస్థానంకు ఆదాయం సుమారు 4 కోట్ల రూపాయలు సమకూరినట్లు దేవస్థానం ఈవో, డిప్యూటీ కలెక్టర్ ఎస్. జ్యోతి మాధవి తెలియజేశారు. మార్గశిరమాసోత్సవములు విజయవంతంగా ముగిసినందున బుధవారం ఉదయం దేవస్థానంలో అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులతో కలిసి జ్యోతి మాధవి విలేకరుల సమావేశం నిర్వహించారు.2021 డిసెంబర్ 5 నుంచి 2022 జనవరి 3 వరకు నిర్వహించిన మార్గశిర ఉత్సవాలు విజయవంతం కావడానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత 2020 కోవిడ్ కాలంలో దేవస్థానంకు వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా తగ్గిందని మార్గశిర మాసోత్సవాలకు మూడు లక్షల మంది భక్తులు రాగా ఈ మార్గశిర మాసోత్సవాలకు కోవిడ్ ఓమిక్రాన్ వైరస్ వ్యాప్తి భయం ఉన్నప్పటికీ 7 లక్షల మంది భక్తులు అమ్మ వారిని దర్శనం చేసుకున్నా రని తెలిపారు. ఈ కారణంగానే అమ్మవారి ప్రత్యేక పూజలు, హుండీ ఆదాయం సుమారు 4 కోట్ల రూపాయలు వచ్చిందని పేర్కొన్నారు. వచ్చే ఫిబ్రవరి మాసం నుండి కనక మహాలక్ష్మి అమ్మవారి దేవ స్థానంలో కొత్తగా సహస్ర తులసీ పూజ, ఆయుష్హు హెూమం ప్రారంభి స్తున్నట్లు ఈవో జ్యోతి మాధవి తెలిపారు. అమ్మవారికి ప్రీతికరమైన ప్రతి లక్ష్మీవారం ఉదయం 7.30 నుంచి 8.30 గంటల వరకు సహస్ర తులసి అర్చన పూజను నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ పూజకు 1500 రూపాయలు రుసుముగా నిర్ణయించినట్లు తెలిపారు. అదేవిధంగా శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి జన్మ నక్షత్రం ఉత్తర నెలకు ఒకసారి వస్తుందని ఆరోజు దేవస్థానంలో ఆయుష్ పూజను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పూజకు 2500 రూపాయలు రుసుముగా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ పూజలకు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ కమిషనర్ నుండి అనుమతి ఉత్తర్వులు మంజూరు కాబడినట్లు తెలిపారు.ఈ సమావేశంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కొల్లి సింహాచలం, డీఈ సీహెచ్.వి. రమణ, ఏఈవో వెంపలి రాంబాబు, ధర్మకర్తలు సుబ్రహ్మణ్యం, అనురాధ, వెంకటరత్నం, ధనలత, మారుతి ప్రసాద్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# గొలుగొండ రెండో వైస్ ఎంపీపీ దంపతులను సన్మానించిన ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్



వైస్ ఎంపీపీ దంపతులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

గొలుగొండ (విజయభాను న్యూస్) : గొలుగొండ మండలం రెండవ వైస్ ఎంపిపిగా ఏకగ్రీవమైన జోగుంపేట ఎంపిటిసి జక్కు నాగమణి, జక్కు అప్పలస్వామినాయుడు దంపతులను బుధవారం నర్సీపట్నం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో...

ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్‌గణేష్ ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు చిటికెల వరహాలబాబు, మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు జువ్వల దేవుడు, మండలం యూత్ అధ్యక్షుడు రామకృష్ణనాయుడు, జక్కు నరసింహ మూర్తి, గోలగాన అప్పారావు, కడియం గంగన్న, చిట్ల అప్పలకొండ, యమలీల సత్యనారాయణ, జక్కు శ్రీనివాసరావు, కుపరాల నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉచితం ద్వారా 2,67,650 రూపాయల లబ్ధి

- నర్సీపట్నంలో పంపన సుబ్బారావు అనే కుటుంబానికి ప్రభుత్వం నుండి అందుతున్న నగదు
- రాష్ట్ర అయ్యరక కార్పొరేషన్ డైరెక్టర్ కర్రి శ్రీనివాసరావు వివరణ



నర్సీపట్నం (విజయభాను న్యూస్) : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ఇస్తున్న ఉచిత పథకాల ద్వారా రాష్ట్రంలో కోటి నలభై ఒక్క లక్షల మంది పేద వారు లబ్ధి పొందుతున్నారు. గతంలో ఇలా ఎన్నడూ జరగలేదని రాష్ట్ర ఇయర్ కార్పొరేషన్ డైరెక్టర్ కర్రి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలోని 21వ వార్డులో పంపన సుబ్బారావు అనే కుటుంబానికి వివిధ పథకాల ద్వారా ఒక సంవత్సరానికి రెండు లక్షల 67 వేలు 650 రూపాయలు లబ్ధి చేకూరుతుందని ఆయన తెలిపారు. విద్యా దీవెన ద్వారా ఒక లక్ష కంటే ఎక్కువ, వసతి దీవెన ద్వారా 36వేలు, రైతు భరోసా ద్వారా 34వేలు, ఆసరా పథకం,సున్నా వడ్డీ పథకం ఇలా మొత్తం అన్ని కలుపుకొని సంవత్సరంలో ఇంత లబ్ధి చేకూరడం రాష్ట్రంలోని ఉన్న కొన్ని కుటుంబాల్లో ఇది కూడా ఒకటని తెలిపారు.

# ఫ్యాక్టరీ కార్మికులపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలంటూ నిరసన కార్యక్రమం

- పూర్వపు స్థానాల్లోనే కార్మికులను కొనసాగించాలి
- షుగర్ ఫ్యాక్టరీ వర్కర్స్ యూనియన్ నాయకుల డిమాండ్



ఫ్యాక్టరీ ఎండి కి వినతి పత్రం అందజేస్తున్న యూనియన్ నాయకులు శరగడం రామునాయుడు, రాయి సూరిబాబు తదితరులు



ఎండి చాంబర్ వద్ద బైఠాయించిన కార్మికులు

చోడవరం (విజయభాను న్యూస్) : ఇటీవల షుగర్ ఫ్యాక్టరీలో జరిగిన కార్మిక యూనియన్ ఎన్నికల్లో గెలుపొందిన యూనియన్ కు ఫ్యాక్టరీ మేనేజ్మెంట్ మద్దతునిస్తూ కార్మికుల బాధ్యతలు వేరే చోటుకు మారుస్తూ కార్మికులపై కక్ష సాధింపు చేస్తున్నారని, తక్షణం ఇలాంటి చర్యలు మానుకోవాలి అంటూ షుగర్ ఫ్యాక్టరీ వర్కర్స్ యూనియన్ నాయకులు రాయి సూరిబాబు, శరగడం రాము నాయుడు డిమాండ్ చేశారు. ఫ్యాక్టరీ ఎండి చాంబర్ వద్ద బుధవారం కార్మికుల తో కలిసి నిరసన చేపట్టారు. కక్షసాధింపు ధోరణి మానుకోవాలి అంటూ నినాదాలు చేస్తూ తమ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఫ్యాక్టరీ ఎండి కి వినతిపత్రం అందజేశారు. అడ్మినిస్ట్రేటివ్ రూల్స్ ను అతిక్రమించి కొంతమంది కార్మికులపై కక్షసాధింపు చేయడం తగదని, మేనేజ్మెంట్ వారు ఇలాగే చర్య లకు ఉపక్రమిస్తే, భవిష్యత్తులో జరిగే పరిణామాలకు మేనే జ్మెంట్ బాధ్యత వహించాల్సి ఉంటుం దన్నారు. ఇప్పటి కైనా ఎవరి స్థానాల్లో వారిని పూర్వ పద్ధతి లోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో పి.ఎస్. నాయుడు, కార్మికులు పాల్గొన్నారు.

# ఆండాళ్ అమ్మవారి కి ఆదిశేషు వాహనం విరాళం



సింహాచలం (విజయభాను న్యూస్) : శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామి వారి దేవస్థానం అనుబంధ ఆలయం కొండ దిగువన వెంకన్న స్వామి ఆలయంలో...

స్వామి అమ్మవార్లకు కొల్లి బోయిన వరలక్ష్మి అనే భక్తురాలు ఇత్తడి ఆదిశేషు వాహనం సమర్పించుకున్నారు. శ్రీ గోదాదేవి తిరుప్పావై ప్రవచనాలకు అమ్మవారి సేవా కాలానికి ఏళ్ళతరబడి పాల్గొంటున్న ఈమె విజయవాడలో ఈ వాహనాన్ని చేయించినట్లు తెలిపారు. ముక్కోటి ఏకాదశి రోజు వెంకన్న స్వామిని అమ్మవారిని మామూలు వాహనంపై అధిష్టింప చేస్తున్నారని ఇటువంటి ప్రత్యేక వాహనం ఉంటే బాగుంటుందని తలంపుతో స్వామి వారి అనుగ్రహంతో ముందుకు వచ్చినట్లు చెప్పారు. వెంకన్న ఆలయ అర్చకులు శ్రీకాంత్ భార్గవ్ దాతకు ఆశీర్వచనం చేసి వెంకన్న ఆశీస్సులు అందించారు.

## ఎమ్మెల్యే అన్నంరెడ్డి అధీప్‌రాజ్ ప్రజా సంక్షేమ యాత్ర

# పి బోనంగి యస్‌విఅర్ లే అవుట్ నుండి ప్రారంభం





పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మండలంలో స్థానిక పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ పాయకరావుబోనంగి పంచాయతీ యస్ విఅర్ లే అవుట్ నుండి ప్రారంభించారు..ఎమ్మెల్యే కి.పి. బోనంగి సర్పంచ్ బండారు కల్పన రాజ్ శేఖర్ , మాజీ ఎంపిటీసి డెక్క శ్రీనివాసరావు,ఆర్.ఈ. సి.ఎస్ మాజీ చైర్మన్ చల్ల కనకారావు, మరియు సీనియర్ నాయకులు ఘన స్వాగతం పలికారు..అనంతరం ఈ సందర్భంగా పెందుర్తి శాసనసభ్యులు అన్నం రెడ్డి అదీప్ రాజ్ 62 లక్ ల రూపాయలు అభివృద్ధి పనులు కు శంకుస్థాపన,ప్రారంభోత్సవాలు చేశారు. 29 లక్షల రూపాయల తో సి.సి రోడ్లు ప్రారంభించారు.డిజిటల్ లైబ్రరీ భవనం 16 లక్షలు తో శంకుస్థాపనలు చేశారు. 17 లక్షల రూపాయల తో 20 కిలో లీటర్ల రక్షిత మంచినీటి వాటర్ ట్యాంక్ ప్రారంభోత్సవం. ఇలా పలు అభివృద్ధి పనులుకు శంఖుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు చేయడం జరిగింది...తదనంతరం ఎమ్మెల్యే గారు పి. బోనంగి, యస్ విఅర్ లే అవుట్, విఎల్ ఎన్ పురం, పి. బోనంగి గ్రామాల్లో పాదయాత్ర చేశారు. అనంతరం సచివాలయంలో



సచివాలయ, ప్రభుత్వ అధికారులతో ప్రజా సమస్యల పై వినతులు స్వీకరించి తక్షణ పరిష్కారానికి శాసనసభ్యులు అదీపరాజ్ అదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మి , పరవాడ జడ్పీటిసి పైల సన్యాసిరాజు , రాష్ట్ర సి.ఈ. సి సభ్యులు పైల శ్రీనివాసరావు ,వైస్ ఎంపీపీ బంధం నాగేశ్వర రావు, వైస్ ఎంపిపి2బూస అప్పలరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు ,సర్పంచ్ బండారు కల్పన రాజశేఖర్, మాజీ అర్ ఇసియస్ చైర్మన్ చల్ల కనకారావు, ఎంపిటిసి గొర్లి వరలక్ష్మి ఎరుకు నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు బొద్దపు చిన్నారావు, పరవాడ ఎంపిడిఒ హేమ సుందరరావు, ఇఒఅర్ డిపద్మజ , పిఅర్ ఎఇ రామారావు, అర్ డబ్లెయస్ ఎఇ షణ్ముఖ , ఐసిడియస్ కుమారి , ఎన్ అర్ జియస్ భాగ్య లత, ఎపిఎమ్ సాయి రమేష్,ఎమ్ ఇ ఒ సునీత , హౌసింగ్ ఇన్స్పెక్టర్ రమణ, పి. బోనంగి పంచాయతీ వైస్ సర్పంచ్ రాము, కార్యదర్శి సుభాష్ , విఅర్వో నారాయనమ్మ, మరియు ప్రభుత్వ అధికారులు,గొర్లివానిపాలెం సర్పంచ్ గొర్లి గోపి, నాయుడు పాలెం సర్పంచ్ కుంద్రపు వరలక్ష్మి సీతారామయ్య, వెన్నలపాలెం ఉప సర్పంచ్ వెన్నెల సన్యాసిరావు, నాయుడు పాలెం ఎంపిటీసి అభ్యర్థి బండారు కృష్ణ బాబు, పరవాడ మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ కోన రామారావు, వై.సి.పి నాయకులు బుగిడి గోవింద్, పరవాడ మండల ముఖ్య నాయకులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్ పంపిణీ చేసిన వజ్రగడ సర్పంచ్

మాకవరపాలెం (విజయభాను న్యూస్) : మాకవరపాలెం మండలం వజ్రగడ పంచాయితీలో బుధవారం పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కాళ్ళ త్రినాధరావు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి తంగేటి అచ్చియ్యమ్మ, గ్రామ పెద్దలు కాళ్ళ అప్పలనాయుడు, రొంగల తాతాజి, గ్రామ వాలంటరీలు గ్రామ వార్డు నెంబర్‌లు పాల్గొన్నారు.

# అచ్యుతాపురంలో సావిత్రి భాయీ పూలే జయంతి

అచ్యుతాపురం ( విజయభాను న్యూస్ ): సావిత్రి భాయీ పూలే 190 వ జయంతి వేడుకలు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం యుటిఎఫ్ మండల మహిళా విభాగం కన్వీనర్ శ్రీమతి అరుణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రి భాయీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ముఖ్య అతిధులుగా జిల్లా సహధ్యక్షులు వత్సవాయి శ్రీలక్ష్మి, జిల్లా మహిళా విభాగం కన్వీనర్ సుభాషిణి దేవి హాజరు అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయీ పూలే వల్లనే ఈ రోజు స్త్రీలు పురోగతి సాధిస్తున్నారని, మహిళలు ముందంజలో ఉన్నారని కొనియాడారు. ఎన్నో కష్టాలు పడి స్త్రీ విద్య కోసం కృషి చేశారన్నారు. ప్రతీ మహిళా సావిత్రి భాయీకి రుణపడి ఉన్నారన్నారు . ఈ కార్యక్రమంలో ఎస్తేర్ రాణి, శాంతి,నాగరత్నం, రమాదేవి, నీరజ, రేఖ, లావణ్య, కుమారి,అనూష,శృతి, జ్యోతి కిరణ్,తేజోవతి పాల్గొన్నారు.





# విజయభాను

## సంపాదకీయం

### భాషా నైపుణ్యాలపైనే దృష్టి

ఈ మధ్య ఒక వీడియో వైరలయింది. అందులో ఆరేండ్ల వయస్సు పాప తన వయస్సు వారికి, ఇతర పాఠశాల విద్యార్థులకు ఆన్‌లైన్ పాఠాలు ఒకటి తరువాత ఒకటి సబ్జెక్టులు గుప్పిస్తుంటే ఎంత కష్టంగా ఉందో ప్రధాని నరేంద్ర మోదీని ఉద్దేశించి చక్కగా వివరించింది. నిజానికి ఆమె ముద్దు మాటల్లో మన విద్యావ్యవస్థలో ఉన్న లోపాలు, చేయవలసిన మార్పులు తెలుస్తున్నాయి.

భాష నేర్చుకోవటం, సాంకేతిక అంశాలు నేర్చుకోవటం కంటే భిన్నంగా ఉంటుంది. దానికి హృదయ స్పందన అవసరమవుతుంది. ఇది పాఠశాల స్థాయిలోనే ఎదుగుతున్న వయస్సు వారికి అబ్బుతుంది. 14 సంవత్సరాల తర్వాత భాషలు నేర్చుకోవటం కష్టమవుతుందని పరిశోధనలు నిరూపించాయి.

మన దేశం ఒకే భాషా సంస్కృతుల వ్యవస్థ కాదు. శతాబ్దాల తరబడి వివిధ రాజ్యాలుగా ఉండి, వివిధ భాషలు, సంస్కృతులు, విదేశీ దండయాత్రల ఫలితంగా వివిధ మతాలు ఏర్పడిన వైవిధ్యభరిత ఉపఖండం. ఇంగ్లీషు ద్వారా బోధన మొదలైన తరువాత 1947 దాకా రాజకీయ కారణాలతో ప్రాంతీయ భాషలను కొంతవరకు నిర్లక్ష్యం చేయటం జరిగింది. అయితే విద్య అందరికీ అందించటంలో విఫలమైన (స్వాతంత్ర్యానంతరం కూడా) ప్రభుత్వాల వల్ల ఈ భాషలకు మేలు జరిగి, ఇంకా వాడుక భాషలుగానే ఉన్నాయి. కానీ ఈ వైవిధ్యాన్ని అర్థం చేసుకోని విద్యావేత్తల వల్ల సమాజంలో చాలా ప్రతికూలతలు, వైరుధ్యాలు పెరిగాయి. భాషల ఔన్నత్యంపై అవగాహన ఉన్న విద్యావేత్తలు ఈ డబ్బు ఏండ్లుగా మొత్తుకుంటున్నా భాషా బోధన మెరుగుపడలేదు, భాషా విధానాన్ని సరిగా రూపొందించలేదు. ఈ వైఫల్యం వ్యాసం మొదట్లో చెప్పిన పాప వీడియోలో తేటతెల్లమైంది. నిజానికి కొవిడ్ మహమ్మారి చాలా విషయాల్లో మన కళ్ళు తెరిపించింది. ఈ ఏడాది కాలం ఆన్‌లైన్ టీచింగ్‌తో మనం పాఠశాల విద్యార్థులను ఎలా తీర్చిదిద్దగలిగి ఉండవచ్చో విశ్లేషిద్దాం!

మన దేశంలో ప్రతి విద్యార్థి ఎదుర్కొనే సమస్య భాషా నైపుణ్యాలు. ప్రపంచ భాష అయిన ఇంగ్లీషు తప్పనిసరిగా నేర్చుకోవలసినదే. దానికి తోడు దేశ భాష నేర్చుకోవాలి. అయితే దేశంలో చాలామందికి ఎందుకూ పనికిరాని హిందీని రాష్ట్ర భాషగా నిర్ణయించటం వల్ల విద్యావ్యవస్థ మీదే కాక చిన్నపిల్లల వ్యక్తిత్వ వికాసం మీద కూడా దెబ్బ పడింది. దాని బదులు సంస్కృతం, ఉర్దూ భాషలను రాష్ట్ర భాషలుగా గుర్తించి వాటిలో ఒకటి, ఇంగ్లీషు, మాతృభాషలను త్రిభాషా సూత్రంలో చేర్చి ఉంటే ఇంత గందరగోళ పరిస్థితి ఉండేది కాదు. ఎందుకంటే ఉర్దూ మాతృభాష అయినవారు మూడో భాషను ఎన్నుకోవచ్చు. అది పర్షియన్ గానీ, అరెబిక్ గానీ అవ్వచ్చు. ఇతర భారతీయ భాషలన్నీ సంస్కృతం నుంచి పుట్టినవే గనుక వారికీ సులభమయ్యేది. పైగా పాఠశాల స్థాయిలో సంస్కృతం నేర్చుకోవడం వల్ల ముఖ్యమైన లాభాలు రెండున్నాయి. ఒకటి సంస్కృత భాష నేర్పినప్పుడు కూడా పిల్లల వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడే అంశాలే ఉంటాయి.

ఉదాహరణకు పంచతంత్ర కథలలో నీతి, నిజాయితీ, త్యాగం, మంచితనం, ధైర్యం, సమాజ స్పృహ ఉంటాయి. మోసం, అసత్య ప్రవర్తన, చెడు మొదలైన వాటిని ఎట్లా రూపుమాపాలి వంటి అంశాలు ఉంటాయి. వీటిని చదువడం వల్ల పిల్లల వ్యక్తిత్వం అలవోకగా ఎదుగుతుంది. మంచీ-చెడూ, ధర్మం-అధర్మం, నీతి-అవినీతి మధ్యనున్న వ్యత్యాసం అర్థం చేసుకోవటమే కాక మంచి వ్యక్తులుగా వారిని రూపుదిద్దుకునేట్టు చేస్తాయి ఈ కథలు. ఇంకా సుభాషితాలు ఒక్కో పద్యం ఒక్కో రత్నం. అయితే వీటిని పాఠశాల స్థాయిలో చెప్పాలంటే భాషా నైపుణ్యాల బోధన మీద కూడా దృష్టి ఉండాలి. ఇది జరిగితే పిల్లలు తమ సంస్కృతిని అవగాహన చేసుకుంటారు. ఇంగ్లీష్ మీడియంలోనే చదువుకున్న తమిళ, మలయాళ విద్యార్థులకు, తెలుగు విద్యార్థులకు ఉండే వ్యత్యాసం చూస్తే ఈ విష యం అర్థమవుతుంది.

## ఎల్ఎంఈ పదోన్నతి పొందిన పోలాకి శ్రీనివాసరావుకు అభినందనలు



సీతమ్మధార (విజయభాను న్యూస్) : ఏపీ ఈపీడీసీఎల్ పర్యవేక్షక ఇంజనీరుగా పదోన్నతి పొందిన ఏపీ బిసి విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పోలాకి శ్రీనివాసరావుని రాష్ట్ర కాంటాక్ట్ ఉద్యోగుల సంఘం, ఉత్తరాంధ్ర విద్యార్థి సేన, ఉత్తరాంధ్ర జానపద వేదిక సంయుక్తంగా ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర విద్యార్థి సంఘం అధ్యక్షులు డాక్టర్ సుంకరి రమణమూర్తి, రాష్ట్ర కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రౌతు గోపి, ఉత్తరాంధ్ర జానపద కళావేదిక వ్యవస్థాపక అధ్యక్షులు మజ్జి దేవిశ్రీ మాట్లాడుతూ రాష్ట్ర అ బీసీ ఉద్యోగుల సంక్షేమం కోసం అహర్నిశలు పాటు పడుతున్న శ్రీనివాస రావు కి ఈ పదోన్నతి రావడం నిజంగా హర్షణీయమని, శ్రీనివాస రావు పై మరింత బాధ్యత పెరిగి బీసీ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమం కోసం మరిన్ని నిర్మాణాత్మకమైన పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో...

వీరితో పాటు ఏపీ ఈపీడీసీఎల్ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు సాయిబాబా, మధుపాడ శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ రీఛార్జ్ యూనిట్ ను ప్రారంభించిన కెకె.రాజు



మాధవధార (విజయభాను న్యూస్) : జీవీఎంసీ 51 వ వార్డు పరిధి మాధవధార వుడా కాలనీ వివిన్ గ్లోబల్ ఎంటర్ ప్రైజెస్ సంస్థ ఆధ్వర్యంలో విశాఖ లో ఏర్పాటు చేయనున్న ఎలక్ట్రానిక్ వాహనాల రీఛార్జ్ యూనిట్ ను మాధవధార కార్యాలయంలో విశాఖ ఉత్తర నియోజక వర్గం సమన్వయ కర్త , రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె.రాజు ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన న మాట్లాడుతూకాలుష్య నియంత్రణకు ముందడుగు .. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైయస్ .జగన్ మోహన్ రెడ్డి అదేశాల మేరకు రాష్ట్రంలో 1 లక్ష ఎలక్ట్రానిక్ ద్విచక్ర వాహనాలను ఫిబ్రవరి నెలలో అందుబాటులోకి రానున్నాయి. జిల్లాకి 10 వేల చెప్పున ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి విడత ఎలక్ట్రానిక్ ద్విచక్ర వాహనాలను అందజేయడం జరుగుతుంది . అలాగే 25 కిలో మీటర్ల దూరంలో ఎలక్ట్రానిక్ రీఛార్జ్ యూనిట్ ను ఏర్పాటు చేయనున్నాము. నూతనంగా మేక్రో పవర్ ను ఆధునీకరించడం జరిగింది.

గ్లోబల్ వార్మింగ్ తగ్గించేందుకు నెడ్ క్యాప్ కృషి చేస్తుంది. కొత్తగ తిరపతి లో ఆటో కార్మికులకు ఖర్చు తగ్గించేందుకు ఆటో లను ఎలక్ట్రానిక్ ఆటో లు గా మార్చే ప్రాజెక్ట్ డిసంబర్ నెల 11 వ తేదీ న పైలెట్ ప్రాజక్ట్ కింద మార్చడం జరిగింది. కార్యక్రమంలో విశాఖ కాకినాడ-పెట్రోలియం కెమికల్, పెట్రోకెమికల్ ఇన్వెస్టుమెంట్ రీజియన్ అర్బన్ డెవలప్మెంట్ అధారిటీ చైర్ పర్సన్ చొక్కాకుల లక్ష్మి , వైసీపీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం , కార్పొరేటర్ లు రెయ్యి వెంకటరమణ , వావిల పల్లి ప్రసాద్ , అల్లు శంకర్ టెయిరెక్స్ సంస్థ ప్రతినిథులు పాల్గొన్నారు.

## అధిక లోడుతో తిరుగుతున్న వాహనలపై 486 కేసులు - 1.68 కోట్లు జరిమానా..



విశాఖపట్నం : నిబంధనలకు విరుద్ధంగా అధికలోడుతో తిరుగుతున్న వాహనాల పై గత ఏడాది జనవరి 1, 2021 నుండి డిసెంబర్ 31, 2021 వరకు జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించి 486 కేసులను నమోదు చేయడంతో పాటుగా 1.68 కోట్లు జరిమానా వసూలు చేయడం జరిగిందని విశాఖ రవాణా శాఖ ఉప కమిషనర్ రాజా రత్నం బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ మేరకు అనకాపల్లి, అత్యుతాపురం, పోర్టు ఏరియా, ఆనందపురం, ఇతర ప్రాంతాలలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు ఎక్కువ సార్లు అధిక లోడుతో తిరుగుతూ పట్టుబడితే సంబంధిత వాహనం యొక్క పర్మిటును సస్పెండ్ చేస్తామని తెలియజేశారు ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు.

### చీమలాపల్లిలో

## కొత్త పెన్షన్లు పంపిణీ



అచ్యుతాపురం ( విజయభాను న్యూస్ ) : పేదల పెన్నిది సీఎం జగన్ మోహన్ రెడ్డి అని సర్పంచ్ సియాద్రి బుజ్జి, ఎంపిటీసీ నగిరెడ్డి నాగేశ్వరరావు అన్నారు. బుధవారం చీమలాపల్లిలో లబ్దిదారులకు కొత్త పెన్షన్లు సర్పంచ్, ఎంపిటీసీ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాంగం

మాసం : మార్గశిర; తిథి : చవితి సా.5.19; ధనిష్ఠ ప.11.59; రా.వ.7.02 ల 8.36.

**గురువారం 06 -01-2022**

a **మేషం** : దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. ఉపాధ్యాయులకు యాజమాన్యం ఒత్తిడి అధికం. ప్రముఖుల సహ కారంతో ఒక వ్యవహారం సానుకూలమవుతుంది. ప్రింటింగ్ రంగాల వారికి బకాయిలు వసూళ్ళలో శ్రమాధిక్యత, ప్రయాసలు తప్పవు. కష్ట సమయంలో మిత్రులు అండగా నిలుస్తారు. ముఖ్యుల కోసం షాపింగ్ చేస్తారు. వృత్తులు వారికి సామాన్యం.

b **వృషభం** : నిరుద్యోగులు, వృత్తులు, ప్రింటింగ్ రంగాల వారికి ఆశాజనకం. మీ శ్రీమతి వైఖరి ఆగ్రహం కలిగిస్తుంది. మీ సోదరుల తీరు మీకెంతో మనస్తాపం కలిగిస్తుంది. ఆకస్మికంగా ప్రయాణం చేయవలసి వస్తుంది. ఆత్మీయులకు, చిన్నారులకు విలువైన కానుకలందిస్తారు. వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్సలు పూర్తి చేస్తారు.

c **మిథునం** : కొంతమంది మీ వ్యాఖ్యలను అపార్థం చేసుకుంటారు. ఎంతో శ్రమించిన మీదట గాని అనుకున్న పనులు పూర్తి కావు. స్త్రీలు అభిప్రాయాలకు ఆమోదం లభించదు. నిరుద్యోగులకు బోనస్ ప్రకటనల పట్ల అప్రమత్తత చాలా అవసరం.

d **కర్కాటకం** : విద్యార్థులు ప్రేమ వ్యవహారాల్లో ఇబ్బందులెదుర్కోవలసి వస్తుంది. చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి అన్ని విధాలా యోగదాయకమైన కాలం. రాజకీయ నాయకులు తరచూ సభలు, సమావేశాల్లో పాల్గొంటారు. పండ్లు, పూల, కొబ్బరి వ్యాపారులకు అనుకూలమైన కాలం.

e **సింహం** : ఒక వ్యవహారం నిమిత్తం ప్లీడర్లతో సంప్రదింపులు జరుపుతారు. ఉద్యోగంలో శ్రమకు నైపుణ్యతకు మంచి గుర్తింపు లభిస్తుంది. పత్రిక, ప్రైవేటు సంస్థలలోని వారికి మార్పులు అనుకూలిస్తాయి. కుటుంబీకుల మధ్య ఆసక్తికరమైన విషయాలు చర్చకు వస్తాయి. అనుకున్న పనులు కాస్త ఆలస్యమైనా కంగారు పడకండి.

f **కన్య** : భాగస్వామిక చర్చల్లో కొత్త విషయాలు చోటు చేసుకుంటాయి. స్త్రీలతో సంభాషించేటపుడు ఓర్పు, సంయమనం పాటించండి. బ్యాంకింగ్ వ్యవహారాలలో మెళకువ అవసరం.

g **తుల** : మీ కావలసిన వస్తువులు లేక పత్రాలు కనిపించకుండా పోయే ఆస్కారం ఉంది. స్త్రీలకు ఆరోగ్యంలో చికాకులు తప్పవు మెళకువ వహించండి. మీ వ్యక్తిగత భావాలకు మంచి స్ఫురణ లభిస్తుంది. ఫాన్సీ, కిళ్ళీ, కిరాణా రంగాలలో వారికి అనుకూలం. ఐరన్, సిమెంటు, కలప, ఇనుము, ఇసుక, ఇటుక వ్యాపారస్తులకు లాభదాయకం.

h **వృశ్చికం** : నిరుద్యోగులకు బోగస్ ప్రకటనల పట్ల అప్రమత్తత అవసరం. సాంఘిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఒక ప్రకటన మీకు ఎంతో ఆందోళన కలిగిస్తుంది. క్రీడల పట్ల ఆసక్తి పెరుగును. మీ శ్రమకుతగిన ప్రతిఫలం కానవస్తుంది. ఉద్యోగస్తులకు అధికారులతో అవగాహన లోపం, తోటివారి సహకారం లభిస్తుంది.

i **ధనుస్సు** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాలకు ప్రోత్సాహం లభిస్తుంది. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. కొత్త ఆదాయ మార్గాలు అన్వేషిస్తారు. విలువైన వస్తువులపై దృష్టి సారిస్తారు. వృత్తి విద్యా కోర్సులో రాణిస్తారు. మిమ్మల్ని తక్కువ అంచనావేసే వారు మీ సహాయం అర్థిస్తారు. బంగారం, వెండి, లోహ రంగాలలో వారికి మందకొడిగా వుండగలదు.

j **మకరం** : దేవాలయ, విద్యాసంస్థలకు దాన ధర్మాలు చేయుట వలన మీ కీర్తి ప్రతిష్ఠలు ఇనుమడిస్తాయి. ప్రముఖులకు కానుకలు, శుభా కాంక్షలందించి వారిని ప్రసన్నం చేసుకుంటారు. ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. విద్యార్థులకు నిరుత్సాహం కానవస్తుంది. వాహనం నడుపునపుడు మెలకువ, ఏకాగ్రత చాలా అవసరం.

k **కుంభం** : ఆర్థిక పరిస్థితి ప్రోత్సహకరంగా ఉంటుంది. షేర్ వ్యాపారస్తులకు ప్రోత్సాహం కానవచ్చును. పదవీ స్వీకారాలకు, వృత్తివ్యాపారాల్లో కొత్త వ్యూహాలు అమలుకు అనుకూలమైన రోజు. వ్యవసాయ, ఎగుమతి, దిగుమతులు లాభిస్తాయి. ఒక కార్యం నిమిత్తం దూర ప్రయాణం చేయవలసివస్తుంది. పాత రుణాలు తీరుస్తారు.

L **మీనం** : పాత మిత్రుల కలయిక సంతృప్తినిస్తుంది. తలపెట్టిన పనులలో విఘ్నాలు, చీటికి మాటికి అసహనం ఎదుర్కొంటారు. మీ జీవిత భాగస్వామి సలహా పాటిస్తారు. వస్త్రాలు, విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. దైవ కార్యక్రమాలలో పాల్గొంటారు.

# రాష్ట్రంలో కుల మతాలకు అతీతంగా జగన్ సంక్షేమ పాలన సాగుతోంది

### - శ్రీకాకుళం జడ్పీ చైర్ పర్సన్ పిరియా విజయ సాయిరాజ్



ఇచ్ఛాపురం /బల్లిపుట్టుగ (విజయభాను న్యూస్) : రాష్ట్రంలో మంగళవారం 623 మండలాల్లో 2వ వైస్ ఎంపీపీలకు ఎన్నికలు నిర్వహించగా 606 మండలాల్లో వైస్సార్సీపీ వైస్ ఎంపీపీ లు గెలుపొందారు. వైస్ ఎంపీపీ ఎన్నికలు ఎక్కువ విభాగం ఏకగ్రీవం జరిగాయని శ్రీకాకుళం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పిరియా విజయ సాయిరాజ్ , ఇచ్ఛాపురం నియోజకవర్గ వైస్సార్సీపీ సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు పిరియా సాయిరాజ్ తెలియజేశారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగనోమోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ, సుపరిపాలనకు నిదర్శనం, ఈ 606 మండలాల్లో వైస్సార్సీపీ వైస్ ఎంపీపీ లు గెలుపుని ప్రజా సంక్షేమ పాలన పై ప్రజలు ఇచ్చిన తీర్పు.రాష్ట్రంలో బీసీ , ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ఓసీ వారికి అందరికి కుడా అన్ని కులాల వారికి వైస్ ఎంపీపీ ఎన్నికల్లో సముచిత స్థానం కల్పించి సామజిక న్యాయం పాటించి ప్రజల మన్ననలు పొందారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి సుపరిపాలన లో రాష్ట్రంలో సంక్షేమం తో పాటు అట్టడుగున వున్న అన్ని కులాలకు కుడా రావలసిన సముచిత స్థానాన్ని కల్పిస్తూ విభిన్న కులాల మధ్య సమతూకం పాటిస్తూ సంక్షేమ రాజ్యంలో సఖల జనుల, సమస్త కులాలు అభివృద్ధి లో పాలు పంచుకోవాలని రాజకీయ చైతన్యం అణగారిన వర్గాల వారికి కూడా కల్పించి ఆదుకుంటు వుండటం జగన్మోహన్ రెడ్డి కి రాష్ట్ర ప్రజలే కాకుండా దేశంలోనే ముఖ్యమంత్రుల ముందు వరుసలో గుర్తించటం జరిగింది. ఇచ్ఛాపురం నియోజకవర్గం సంబంధించి ఇచ్ఛాపురం నియోజకవర్గానికి 4 మండలాల్లో 2వ వైస్ ఎంపీపీ లు గా మండలాల వారిగా మండల పరిషత్ వైస్ ప్రెసిడెంట్ %--% 2 అభ్యర్థులు:

ఇచ్ఛాపురం మండలం %--% దున్న గురుమూర్తి (అగ్నికులక్షత్రియ బీసీ -ఏ (బుర్జపాడు),

కంచిలి మండలం - భాగ్యవతి పండా ( ఒరియా మైనారిటీ ఒరియా బ్రాహ్మిన్ ఓసీ (జలంత్రకోట), సోంపేట మండలం - రేగు ప్రేమ ఎస్సీ (సోంపేట 04),

కవిటి మండలం - కర్రి గోపయ్య (బెజ్జిపుట్టుగ మత్స్యకార బీసీ -ఏ ) ఈ నాలుగు మండలాల వైస్ ఎంపీపీ - 02 లను సన్మానించారు.ప్రజలు చూపిస్తున్న అభిమానానికి ముగ్ధులై ప్రతి వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు అంతా కుడా జగనన్నకు తోడుగా ప్రజలకు సంక్షేమ ఫలాలు సక్రమంగా అందించే దిశగా కృషి చేస్తున్నారు.ఈ పత్రిక సమావేశం లో గ్రినింగ్ & బ్యుటిఫికేసన్ చైర్మన్ నర్తు రామారావు, మాజీ శాసనసభ్యులు నరేష్ కుమార్ అగర్వాల్, రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేస్వర రెడ్డి, డీసీఎంస్ చైర్మన్



ప్రతినిధి సల్ల దేవరాజ్, నాలుగు మండలాల ఎంపీపీ లు, జడ్పీటీసీ లు మరియు వైస్ ఎంపీపీ లు సర్వశ్రీ కంచిలి మండల ఎంపీపీ పైలా దేవదాస్ రెడ్డి, కవిటి మండల ఎంపీపీ ప్రతినిది కడియాల ప్రకాష్, ఇచ్ఛాపురం మండల జడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, కంచిలి మండల జడ్పీటీసీ ప్రతినిధి ఇప్పిలి కృష్ణ రావు, మత్స్య కార్పోరేషన్ డైరెక్టర్ మడ్డు రాజారావు, కవిటి వైస్ ఎంపీపీ పూడి నేతాజీ, సోంపేట వైస్ ఎంపీపీ గుమ్రాల శ్రీను, ఇచ్ఛాపురం వైస్ ఎంపీపీ దువ్వు వివేకానంద, మాజీ ఎంపీపీ కారంగి మోహన్ రావు,పి ఏ సీ ఎస్ అధ్యక్షులు వజ్జ మృత్యువు0జయ రావు, ఎంపీటీసీ పొడుగు కామేష్ మరియు నాలుగు మండలాల వైస్ ఎంపీపీ లు తదితరులున్నారు పాల్గొన్నారు.

# అప్పన్న ముక్కోటి ఏకాదశి ఉత్సవ ఏర్పాట్ల పై సమీక్ష

## వివిధ శాఖ అధికారులతో ఇఓ సూర్యకళ భేటీ



సింహాచలం (విజయభాను న్యూస్) శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామివారి వైకుంఠ ఏకాదశి మహోత్సవానికి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు సింహాచలం దేవస్థానం ఈవో ఎంవి సూర్యకళ బుధవారం మధ్యాహ్నం ఆలయ మండపంలో ఏర్పాటు పై ఆమె వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు ప్రధానంగా పోలీసు మెడికల్ ఎలక్ట్రికల్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈవో సూర్య కళ మాట్లాడుతూ భక్తుల రద్దీకి తగ్గట్టుగా క్యూలైన్లు అవసరమైన అన్ని చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. విశేషంగా ఆలయానికి విద్యుత్ దీపాలంకరణ చేయాలని భక్తులకు తాగునీరు వైద్య సదుపాయం ఏర్పాటు కు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అపరిమితంగా అన్నప్రసాదం అందుబాటులో ఉంచుతామన్నారు. డిప్యుటేషన్ పై ఇతర ఆలయాలు నుంచి సిబ్బందిని రప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వాహనాల పార్కింగ్కు కు ప్రత్యేక సదుపాయం ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులు ను కోరారు. నిరంతరాయంగా అధిక సంఖ్యలో బస్సులు నడపాలని ఆర్టీసీ కి విజ్ఞప్తి చేశారు. అంబులెన్సులు అందుబాటులో వుంటుందని, వైద్య బృందంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తామని చెప్పారు. ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీహరి రాజు ఎస్సై శ్రీనివాసరావు, ఎస్ ఐ రఘురాం, ఎలక్ట్రికల్ ఏఈ సురేష్ , సింహాచలం డిపో మేనేజర్ మల్లికార్జున రావు, దేవస్థానం ఈ ఈ శ్రీనివాసరాజు రాంబాబు నాగేశ్వరరావుఏ ఈ తాతాజీ అప్పారావు ఏఈఓ ఆనంద్‌కుమార్ తిరుమలేశ్వరారావు రమణమూర్తి ట్రస్టు బోర్డు సభ్యులు దినేష్ రాజు సూరిబాబు గరుడ మాధవి నరసింహ నాయుడు నాగేశ్వరరావుఆశా కుమారిదాడి దేవి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు మన్యం బంద్‌ను జయప్రదం చేయండి

### గిరిజన సంఘం ఎస్ఎఫ్ఐ

అరకులోయ (విజయభాను న్యూస్): అరకు వేలి మండలం గిరిజన సంఘం కార్యాలయంలో బుధవారం జరిగిన మాతృ భాషా వాలంటీర్ల సంఘం సమావేశం లో మండల నాయకులు రమేష్ మాట్లాడుతూ పాడేరు ఐటీడీఏ పరిధిలో గల మాతృభాష వాలంటీర్లు సుమారుగా 708 మంది ఉన్నారు, భాష వాలంటీర్లు కొరోనా సంక్షోభంలో నానా కష్టాలు పడి ఆదివాసి మాతృభాషను ఆదివాసి పిల్లలకు విద్యను బోధించడం జరిగిందనారు ప్రభుత్వ ఆదేశాల మేరకు అలాగే ఐటిడిఏ అధికారుల ఆదేశాల మేరకు విధులకు హాజరు అవగా జీతభత్యాలు ఇవ్వనందున అలాగే రెన్యువల్ చేయలేనందున పాడేరు ఐటీడీఏ లో గిరిజన సంఘం'ఆధ్వర్యంలో భాష వాలంటీర్లను రెన్యువల్ చేయాలని జీతభత్యాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని సుమారుగా 14 రోజులు దీక్షలు చేసి ఐ టి డి ఎ ముట్టడి చేసినప్పటికీ ఐటీడీఏ అధికారులు అలాగే ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు స్పష్టమైన సమాధానం చెప్పలేకపోతున్నారు, అందు నిమిత్తం గిరిజన సంఘం ఆధ్వర్యంలో అలాగే భాష వాలంటీర్ల సంఘం ఎస్ఎఫ్ఐ సంఘాలను కలిసి మన్యం బంద్ ను పిలుపునివ్వడం జరిగింది.

ఈ యొక్క మన్యం బంద్ ను అయినా ప్రభుత్వం అలాగే ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు కళ్ళు తెరిచి మాతృభాష వాలంటీర్లను రెన్యువల్ చేసి జీతభత్యాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని అయన అన్నారు లేదంటే ఈ యొక్క పోరాటం ను ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం అన్నారు.

నేడు జరగబోయే మన్యం బంద్ ను వివిధ పార్టీల ప్రజాప్రతి నిధులు వివిధ సంఘాల నాయకులు అలాగే ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు ఇవ్వాలని కోరుతున్నాం అన్నారు.

## పిహెచ్‌సి లో ముమ్మరంగా నాడు - నేడు

అనంతగిరి (విజయభాను న్యూస్) : ప్రతక్ష పర్యవేక్షణ చేస్తున్న వైద్యులు పవన్ కుమార్,దివ్యలి అనంతగిరిమండలంలో లంగుపర్తి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం లో వైద్యాధికారుల పర్య వేక్షణలో చురుకుగా పనులు జరుగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మకంగానాడు నేడు ద్వారా ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలను రూపు రేఖలు మార్చేందుకు పూ నుకుంది, దానిలో బాగంగానే పనులను పూర్తి చేసేందుకు దగ్గరఉంది పర్యవేక్షణ చేస్తునమని డాక్టర్స్ పవన్, దివ్య తెలిపారు.ఒక వైపు ప్రజలకు వైద్య సేవలు అందిస్తూనే సకాలంలో పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తునమన్నారు.

## తల్లిదండ్రులు మందలించారని యువకుడు ఆత్మహత్య

మాకవరపాలెం (విజయభాను న్యూస్) : తల్లిదండ్రులు మందలించారన్న మనస్థాపంతో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని బిఎస్.పేట గ్రామానికి చెందిన మొగిలి సాయికుమార్(22) ఇంటర్మీడియేట్ పూర్తి చేసి ఖాళీగా ఉన్నాడు. మద్యం సేవించడంతో పాటు చెడు వ్యసనాలకు బానిసై అప్పులు చేస్తూ తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. ఈ నేపధ్యంలో తల్లిదండ్రులు మందలించడంతో సోమవారం ఇంటి నుంచి వెళ్లిపోయాడు. మాకవరపాలెం-పిపి.అగ్రహారం మధ్యలో ఉన్న సర్పానది వంతెన వద్ద పురుగు మందు తాగాడు. అనంతరం ఈ విషయాన్ని సాయికుమార్ తన బంధువుకు సమాచారం ఇవ్వడంతో వెంటనే నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి 108లో తరలించారు. అక్కడ నుంచి విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. సాయికుమార్ తండ్రి అప్పలనాయుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామకృష్ణారావు తెలిపారు.

## ముఖద్వారం మురిపించేందుకు ముచ్చెమటలు

**- మేజర్ పంచాయతీ సర్పంచ్ లోచల సుజాత పడరాని పాట్లు**

**- పర్యాటక ప్రాంతం కావడంతో ప్రాధాన్యత ఇస్తున్నాం అంటున్న సుజాత**



నర్సీపట్నం (విజయభాను న్యూస్): ప్రస్తుతం పంచాయతీల పరిస్థితి దీనావస్థలో ఉంది. ఉన్న నిధులన్నీ ప్రభుత్వం వెనక్కు లాగేసుకుంది. ప్రజల వద్ద మొఖం చూపించడానికి ప్రజాప్రతినిధులు ముఖం చాటేస్తున్నారు. ఇటువంటి తరుణంలో పండుగ కాలం కావడంతో, ప్రజలు చీకటితో సంచారం చేయకుండా జిల్లాలోని గొలుగొండ మండలం ఏ ఎల్ పురం పంచాయితీ సర్పంచ్ సుజాత ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. నిధులు ఉన్నాయా లేదా అనేది పక్కనపెట్టి, స్వయంగా తానే దగ్గరుండి ముఖ ద్వారాలు మురిపించేలా ఎండలో సైతం ముచ్చెమటలు పడుతున్నా..... వెలుగులు విరజిమ్మే వరకు పట్టువిడవకుండా పని చేయించారు. అల్లూరి సీతారామరాజు సమాధులకు వద్దకు పర్యాటకులు ఎక్కువగా వచ్చి పోయే ప్రాంతం కావడంతో ఆమె మరింత శ్రద్ధ తీసుకొని ఇప్పటికే పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించారు. స్థానికంగా ఉన్న వైఎస్సార్ సీపీ నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల భాస్కర్ నాయుడు ఎంపీటీసీ బుల్లి ప్రసాదు, స్థానిక గా ఉంటున్న ఎంపీపీ మణికుమారి తదితరులు ఆమెకు తగు సూచనలు సలహాలు ఇస్తున్నారు దీంతో ఆమె మరింత ఉత్సాహంగా పని చేస్తున్నారు అనడంలో ఎటువంటి సందేహమూ లేదు.

## తూర్పుగోదావరి జిల్లా బ్రహ్మపురి ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న కుల వివక్షను తీవ్రంగా ఖండిస్తున్నాం

### టి.ఎన్.ఎస్.ఎఫ్ అరకు పార్లమెంట్ అధ్యక్షులు తామర్ల సత్యనారాయణ



పాడేరు (విజయభాను న్యూస్) : తామర్ల సత్యనారాయణ టి.ఎన్.ఎస్.ఎఫ్ అరకు పార్ల మెంట్ అధ్యక్షులు మాట్లాడుతూ తూర్పు గోదావరి జిల్లా కె.గంగవరం మండలం బ్రహ్మపురి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న కులవివక్ష ను తీవ్రంగా ఖండిస్తున్నాం. అగ్ర వర్ణాలకు చెందిన 26 మందిని బెంచీల పైన అధునాతన గదులలో, తక్కువ కులాలకు సంబంధించిన 26 మందిని నేల మీద కూర్చోబెట్టి పాఠాలు బోధించడం సిగ్గుమాలిన చర్య. నాడు- నేడు క్రింద నిర్మించిన అధునాతన భవంతులలో అగ్రవర్ణ విద్యార్థులకు పాఠాలు, శిధిలావస్థలో ఉన్న భవనాలలో తక్కువ కులాలకు చెందిన వారికి పాఠాలు బోధించటం ప్రభుత్వం అంటరానితనాన్ని ప్రోత్సహించడమే. జగన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలలో కులవివక్ష సిగ్గుచేటు. తూర్పు గోదావరి జిల్లా బ్రహ్మపురి గ్రామంలో కుల వివక్ష జరుగుతుంటే జిల్లా విద్యాశాఖ అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఏం చేస్తున్నట్లు?కుల వివక్ష చూపిస్తున్న టీచర్లను మండల అధికారులను తక్షణమే సస్పెండే చేయాలి. అంటరానితనం అమానుషమైనప్పటికి కూడా జగన్ రెడ్డి ప్రభుత్వంలో సర్కారీ బడుల్లో జరగటం దురదృష్టకరం. ఆధునిక సమాజంలో సర్కారీ బడుల్లో కులవివక్ష తీవ్ర అభ్యంతరకరం. బి.సి మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో బి.సి విద్యార్థులపై కులవివక్ష సిగ్గు చేటు బ్రహ్మపురి ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న కుల వివక్షను నిరసిస్తూ సంబంధిత అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని చలో బ్రహ్మపురికి పిలుపునిస్తున్నాం.

## కాశీపురం పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు



దేవరాపల్లి, (విజయభాను న్యూస్ ) : మండలంలోని కాశీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సరికొత్తగా బుధవారం సరికొత్తగా సంక్రాంతి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో రకరకాల గొబ్బెమ్మలతో రంగవల్లులు రసవత్తరంగా, రసరమ్యంగా సాంస్కృతిక కార్యక్రమాలతో సంక్రాంతి సంబరాలు సకల సంతోషాలతో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం నాగమణి, ఉపాధ్యాయులు కొటాన రాంబాబు, ఉపాధ్యాయ సిబ్బంది కలిసి అభినందించారు.

## రాజ్య సభసభ్యుడు ఎంపీ, జివియల్ నరసింహారావుకు ఘన స్వాగతం




గాజువాక (విజయభాను న్యూస్): రాజ్య సభసభ్యుడు, బీజేపీ నేత జివియల్ నరసింహారావు రెండు రోజుల విశాఖ పర్యటనలో బాగంగా జిల్లా పార్టీ కార్యాలయానికి విచ్చేశారు. జిల్లా అధ్యక్షులు మేడపాటి రవీంద్ర ఆధ్వర్యంలో నాయకులు కరణంరెడ్డి నరసింగ రావు పొలిమేర శ్రీను, గూటూరు శంకరరావు, బొండా యజిరావు, రాజశేఖర్ తదితరులు ఆయనను మర్యాదపూర్వకంగా కలసి పుష్ప గుచ్ఛమిచ్చి ఘణ స్వాగతం పలికారు.

కేంద్ర ప్రభుత్వం విశాఖ జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉందని జీవీఎల్ నరసింహారావు అన్నారు.

ఐ.ఐ.ఎమ్ సమీర్, హెచ్.పి.సి.ఎల్. లా యూనివర్శిటీ మెర్టెక్ పార్కు వంటి సంస్థలను సందర్శించారు.

## ప్రాణనష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టిన కొయ్యూరు ఎంపిపి రమేష్

కొయ్యూరు (విజయభాను న్యూస్) : కొయ్యూరు మండలానికి 40 కిలో మీటర్ల దూరంలో ఉన్న టీటురాళ్లు, కె.గంగవరం గ్రామాలకు ప్రజా సమస్యలపై నాలుగు రోజుల క్రితం పర్యటించిన కొయ్యూరు మండల ఎంపిపి బడుగు రమేష్ కరెంట్ స్తంభాలు పాడై, విరిగిపోయి, వంగిన స్తంభాలు గుర్తించడం జరిగింది. వెంటనే సంబంధిత విద్యుత్ అధికారులతో మాట్లాడి సమస్యను వివరించారు. సమస్యను విన్న అధికారులు వెంటనే సమస్యను పరిష్కరించారు. ఎన్నో రోజుల నుండి ఉన్నా ఈ ప్రమాదకరమైన సంఘటనను కరెంట్ పోల్స్ ప్రమాదంను ముందు చూపుతో ప్రాణనష్టం జరగకుండా యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించిన ఎంపిపిని ఆయా గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## మందుబాబులుకు జైలు జరిమానా

**విజయభాను ప్రతినిధితో ఎస్ఐ రామకృష్ణ**



పరవాడ (విజయభాను న్యూస్) : గడిచిన తేదీలలో పరవాడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వక్తులను బుధవారం నాడు హౌనరబుల్ కోర్టు స్పెషల్ రెండవ తరగతి మెజిస్ట్రేట్ వారి వద్ద హాజరు పరుచుగా, మొత్తం 8 మంది వక్తులలో అనకాపల్లి కోర్టు వారు ఇద్దరు కు 4,000/- చొప్పున, ముగ్గురు కు 3,000/- చొప్పున, ముగ్గురు కు 2,000/- చొప్పున మొత్తం 23,000/- జరిమానా విధించి డమైనది అని పరవాడ ట్రాపిక్ సబ్ ఇన్స్ పైక్టర్ రామకృష్ణ తెలియపరిచారు.

## కల్లుగీత కార్మికులకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు పంపిణీ



దేవరాపల్లి, (విజయభాను న్యూస్) :కళ్ళు గీత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన ప్రభుత్వ గుర్తింపు కార్డులను ప్రభుత్వ విప్ బూడి ముత్యాల నాయుడు బుధవారం స్థానిక రైవాడ జలాశయం అతిథిగృహం వద్ద కల్లుగీత కార్మికులకు గుర్తింపు కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి కర్రి సత్యం, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, కుల సంఘాల డైరెక్టర్లు వరదపురెడ్డి సింహాచలం నాయుడు, సిమ్మా అప్పన్న, బోయలకింతాడ సర్పంచ్ బూరే బాబురావు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఒక్రిడ్జ్ ఇంటర్ నేషనల్ స్కూల్ లో పదమూడవ వార్షిక దినోత్సవం



భీమునిపట్నం: ఒక్రిడ్జ్ ఇంటర్ నేషనల్ స్కూల్ లో విద్యనభ్యసించి చున్న ప్రతి విద్యార్థి ప్రకృతి అనే మాతృ మూర్తి పై ప్రేమని చూపాలని ప్రతి వ్యక్తినీ కోరుతున్నామని పాటశాల డైరెక్టర్ అమిత్ జైన్ అభిప్రాయ పడ్డారు ఒక్రిడ్జ్ ఇంటర్ నేషనల్ స్కూల్ పదమూడవ వార్షిక దినోత్సవం సందర్భంగా మూడు రోజులు పాటు ఈ వేడుకలు జరుగుతున్నాయని చెప్పారు. విద్యార్థులు విద్య సామాజిక క్రీడలు సంగీతం ప్రదర్శన ఎంతో అలరించాయి. మొదటి రోజు ఈ కార్యక్రమానికి ఆంద్ర విశ్వ విద్యాలయం ఫైన్ ఆర్ట్స్ విభాగాధిపతి ఎస్ శ్రీనివాస్, మునిసిపల్ కమిషనర్ డాక్టర్ జీ లక్ష్మీ ష స్కూల్ ప్రిన్సిపల్ శైలా భమిడి పాటి తదితరులు పాల్గొన్నారు.

## అడినో కాసినామా కేన్సర్ కి సంగివలస ఎన్ఆర్‌హెచ్ లో శస్త్రచికిత్స



భీమునిపట్నం(విజయభాను న్యూస్) : విజయనగరం జిల్లా పార్వతి పురం మండలం ఎంఅర్ నగర్ కు చెందిన పప్పల. కొండల రావు 62 సంవత్సరాలు ఇతనికి ఒళ్ళు అంతా దురద ఆకలి వేయక పోవడం బరువు తగ్గడం తో మూడు నెలలు బాద పడ్డారు ఎన్నో కార్పొరేట్ ఆసుపత్రి తిరిగితే ఆపరేషన్ చేయాలనీ అన్నారు. అతను సంగివలస అనిల్ నిరుకొండ ఆసుపత్రిలో అడినో కాసినామో కేన్సర్ కి లేజర్ ఆపరేషన్ ద్వారా పదకొండు గంటలు విజయవంతంగా శస్త్ర చికిత్స చేసి దానిని తొలగించారు. ఈ ఆపరేషన్ లో సర్జికల్ లీడర్ డాక్టర్ యర్రా ప్రసాద్, సభ్యులు డాక్టర్ , వంశీ డాక్టర్ ధనుంజయ్ హేమంత్ మత్తు డాక్టర్లు రాజేంద్రప్రసాద్ ,గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ ఫలితాలు ప్రజలు అందిపుచ్చుకోవాలి

## చిలకలగెడ్డ ఎమ్పీటీసి తడబరిక మితుల



అనంతగిరి (విజయభాను న్యూస్) : ఎన్ఆర్ పురం పంచాయతీ కేంద్రంలో బుధవారం జరిగిన గ్రామ సభకు ముఖ్యఅతిథిగా చిలకల గెడ్డ సెగ్మెంట్ ఎంపిటిసి తడబారికి మితుల గారు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీటీసీ గారు మాట్లాడుతూ మండలంలో వెనుకబడిన పంచాయతీలలో ఎన్ఆర్ పురం ఒకటని ఇక్కడ చాలా గ్రామాలకు రోడ్డు సౌకర్యం మంచి నీటి సౌకర్యం లేదనే విషయం గురించి అధికారులకు తెలియజేయడం జరిగింది అని ప్రజలకు తెలియజేశారు. పెరిగిన పింఛను గూర్చి 2250 నుండి 2500 ఇస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా మొదటి గ్రామ సభలో లో ఇచ్చిన కొన్ని వాగ్దానాలను గుర్తు చేశారు అందులో చీమిడి వలస కు రోడ్డు సౌకర్యం కల్పిస్తామని అప్పట్లో తెలియజేసిన విషయాన్ని గుర్తు చేశారు రోడ్డు శాంక్షన్ అయిందని మరొక నెల రోజుల్లో రోడ్డు పనులు లు ప్రారంభిస్తారని తెలియజేశారు.జగనన్న ప్రభుత్వం మనకు అండగా ఎప్పుడు వుంటుంది అని ప్రతి గ్రామానికి ఈ ఐదు సంవత్సరాలలో రోడ్డు సౌకర్యం కల్పించడానికి కృషి చేస్తానని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ సన్యాసమ్మ, రామయ్య కార్యదర్శి అర్జున్ సచివాలయ సిబ్బంది వార్డు నెంబర్స్ వాలంటీర్లు. త ది తరులు పాల్గొన్నారు.

# రత్నంపేటలో తక్షణమే

# తాగునీటి సమస్య పరిష్కరించండి



తాగునీటి సమస్యను పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

కొయ్యూరు (విజయభాను న్యూస్) : కొయ్యూరు మండలం రత్నంపేట పంచాయతీలో తాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని బిజెపి గిరిజన మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూడా కృష్ణారావు డిమాండ్ చేశారు. ఈ మేరకు గ్రామంలో తాగునీటి సమస్యను పరిశీలించి గ్రామస్థులతో మాట్లాడారు. పంచాయతీలో తాగడానికి నీరు లేక, నాలుగు నెలలుగా బాధపడుతున్న మండల ఇంజనీరింగ్ శాఖ కానీ ప్రభుత్వ అధికారులు గానీ స్పందించకపోవడం దారుణమన్నారు. ఒక వైపు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి జలజీవన్ మిషన్ పథకం ద్వారా ప్రతీ గ్రామంలో కూడా సురక్షితమైన మంచినీరు అందించాలని కోట్లాది రూపాయలు మంజూరు చేసిన స్థానికంగా ఉన్న అధికారులు, నాయకులు పట్టించోకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఇప్పటికైనా అధికారులు, నాయకులు స్పందించి గ్రామంలో వెంటనే తాగునీటి సమస్య తీర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అప్పలరాజు, మండల అధ్యక్షులు గిరిజన మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు, అరకు జిల్లా కార్యవర్గ సభ్యులు వీరబాబు, దేముడు, ప్రధాన కార్యదర్శి కోరు నూకరాజు, గ్రామ పెద్దలు, సర్పంచ్‌లు శంకరరావు, గణేష్, ఉల్లి పోతురాజు పాల్గొన్నారు.

# జనసేన నాయకుడు శివ కుటుంబానికి

# అన్ని విధాలా తోడుగా ఉంటాం

## జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ సూర్యచంద్ర



నివాళ్లు అర్పిస్తున్న సూర్యచంద్ర

గొలుగొండ (విజయభాను న్యూస్) : ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గొలుగొండ మండలం పాతకేడిపేట గ్రామానికి చెందిన అనిశెట్టి శివ కుటుంబానికి అన్ని విధాలా తోడుగా ఉంటామని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర అన్నారు. బుధవారం శివ చిత్రపటానికి ఘన నివాళ్లు అర్పించి కుటుంబాన్ని ఓదార్చారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ

శివ జనసేన పార్టీలో క్రియాశీలక సభ్యునిగా ఉంటూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారని తెలిపారు. శివ మరణం పార్టీకి తీరని లోటన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కుమార్ ప్రమాదవశాత్తు జనసేన కార్యకర్తలు మరణిస్తే ఐదు లక్షల రూపాయల బీమా ప్రకటించారని, ఆ భీమా శివ కుటుంబానికి ఈ నెలాఖరున పార్టీ రాష్ట్ర నాయకుల చేతుల మీదుగా అందజేస్తామన్నారు. అలాగే శివ కుటుంబానికి జనసైనికులందరూ అండగా ఉండాలన్నారు.

ఈ కార్యక్రమంలో నాయకులు రేగుబండ్ల శివ, సలాదుల ప్రసాద్, లంక సత్యనారాయణ, ఎం.రామకృష్ణ, గెడ్డం దొరబాబు, పాతాళ శివ తదితరులు పాల్గొన్నారు.

# నిధులు లేవు సమస్యలు పరిష్కారం కావాలంటే పోరాటమే

## దారెల గ్రామ సభలో సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి



పాడేరు (విజయభాను న్యూస్) : ముంచంగిపుట్టు మండలం దారెల గ్రామ పంచాయితీ కోడాపుట్టు గ్రామంలో జరిగిన గ్రామ సభలో పంచాయితీ సమస్యలపై పలు అంశాలపై చర్చించారు కొడాపుట్, రంగిలిసింగి, పెద పేట, మాలిపుట్ గ్రామాలలో అన్ని తారు రోడ్లు డ్రైనజీ, సి సి రోడ్ల పై చర్చించారు అనంతరం సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ పంచాయితీలో నిధుల లేవని సమస్యలు పరిష్కరం కావాలంటే పోరాటాల ద్వారానే సాధ్యమని, పోరాటాల ద్వారానే మురళీపుట్, పెదపేట, రంగిలిశింగి, కోదాపుట్ గ్రామాలలో నాడు నేడు ద్వార స్కూల్ రిపేర్ ఫండ్స్ సాంక్షేన్ అయిందని పంచాయితి సమస్యలు పరిష్కరనికి అనేక సార్లు అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళమని ఇప్పుడు ప్రజలు పోరాటానికి సనద్దం కావాల్సిందేనని దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి విజ్ఞప్తి చేశారు అనంతరం పంచాయితీలో గల పింఛను దారులకు సర్పంచ్ పింఛన్లు పంపిణీ చేయటం జరిగింది ఈ గ్రామసభ లో ఉప సర్పంచ్ మధు,సెక్రటరీ చిన్న, సచివాలయ సిబ్బంది గ్రామ పెద్దలు చవిటియ గోపాలం, రామ్మూర్తి, వార్డ్ మెంబర్లు లలిత్, నాగేశ్వరావు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కలిగొట్లలో అగ్ని ప్రమాదం

## - ప్రభుత్వ విప్ బూడి సాయం



దేవరాపల్లి,(విజయభాను న్యూస్) : మండలంలోని కలిగోట్ల గ్రామంలో మంగళ వారం అర్ధరాత్రి యస్.సి కోలనీలో జరిగిన అగ్ని ప్రమాదం సంభవించింది.ఈ ప్రమాదంలో ఎరుకుల కులానికి చెందిన గోర్లి సత్తిబాబు, గొర్లి దేముడుకి చెందిన రెండు తాటాకు ఇల్లులు కాలిపోయి పూర్తిగా దగ్ధంవుయయ్యాయి. ఈ కుటుంబాలను ప్రభుత్వ విప్, మాడుగుల శాసనసభ్యులు బూడి ముత్యాలనాయుడు సంఘటన స్థలాన్ని పరిశీలించి బాధితులను ఓదార్చారు. బాధితులకు అయిదు వేల రూపాయలు తన స్వంత డబ్బులు తక్షణ సాయంగా అందించారు. గ్రామ సర్పంచ్ గొర్రెపోతు సుధారాణి, గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన 30 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులను వారి చేతుల మీదుగా అందించి ప్రభుత్వం నుండి చేయవలసిన సహాయాన్ని తక్షణం మంజూరు చేయాలని దేవరాపల్లి మండల తహాశీల్దార్ జె. రమేష్ బాబును , స్థానిక వి.అర్.ఓకి సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్సీపీ అధ్యక్షులు బూరె బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య సినిమా లో 'ఏడెడో నిమరొచ్చని ఆర్ఎంపి డాక్టర్లు అయిపోతున్నారు'


# అన్న పదాన్ని తక్షణమే తొలగించాలి

## - రాష్ట్ర అనుభవ వైద్య సంఘాల సమాఖ్య సంఘం(ఫెడరేషన్) రాష్ట్ర అధ్యక్షుడు రాజా సిద్దార్ధ



గుంటూరు (విజయభాను న్యూస్) : ఇటీవల మెగాస్టార్ చిరంజీవి నటించిన ఆచార్య సినిమాలో ఒక పాటలో సినీ గేయ రచయిత ఆర్ఎంపి లను కించపరిచే విధంగా ఆచార్య సినిమాలో సాహిత్యం పెట్టడం జరిగిందని,ఈ పాట మధ్యలో ఆర్ఎంపి లను కించపరిచే విధంగా "స్త్రీ ని ఏడెడో నిమరొచ్చని ఆర్ఎంపి డాక్టర్లు అయిపోతున్నారు" అనే పదం ఉండటం పట్ల రాష్ట్ర అనుభవ వైద్య సంఘాల సమాఖ్య సంఘం ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాజా సిద్ధార్థ తీవ్రంగా ఖండించారు.ఆర్ఎంపీ వైద్యులు క్వాలిఫైడ్ డాక్టర్లు వద్ద కొన్ని సంవత్స రములు పనిచేసి ఆ యొక్క అనుభవంతో అనుభవ పూర్వకంగా గ్రామీణ, పట్టణ, మురికి వాడలో రాత్రనక,పగలనక ప్రాథమిక వైద్యం చేస్తూ ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చుకుంటూ సేవే పరమావధిగా బావించి సేవలందిస్తున్న ఆర్ఎంపి లను అగౌరవ పరచే విధంగా ఆచార్య సినిమా లోని ఒక సాహిత్యంలో ఉందని కావున ఆ పదాన్ని వెంటనే తొలగించి బేషరతుగా ఆర్ఎంపి వ్యవస్థకు ఆచార్య సినిమా గేయ రచయిత క్షమాపణ చెప్పాలని రాష్ట్ర అనుభవ వైద్య సంఘాల సమాఖ్య సంఘం (ఫెడరేషన్) రాష్ట్ర అధ్యక్షుడు రాజా సిద్ధార్థ డిమాండ్ చేసారు.ఈ సందర్భంగా రాజా సిద్దార్ద మాట్లాడుతూ భారతదేశంలో భారత సెక్యురిటీ ఫోర్స్ లేక పోతే భారతదేశ చిత్ర పటాన్ని చూడ లేమని,అలాగే పోలీసు వ్యవస్థ లేక పోతే ప్రజలు ప్రశాంత జీవితాన్ని చూడలేరని, అదేవిధంగా ఆర్ఎంపి వైద్యుడు లేకపోతే ప్రజల యొక్క ఆరోగ్య స్దితిగతులను ఊహించ లేమని,నిస్వార్ధ,నిష్కల్మషముగా ప్రాథమిక వైద్య సేవలు అందిస్తున్న కల్మషము లేని వైద్యుడు ఆర్ఎంపి వైద్యుడు అని తెలిపారు.

# మండలంలో విస్తృతంగా పర్యటించిన బీజేపీ నాయకులు



కిడ్నీ బాధితులతో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

కొయ్యూరు (విజయభాను న్యూస్) : బీజెపి మండల అధ్యక్షులు మురుకుర్తి అప్పలరాజు ఆధ్వర్యంలో బిజెపి గిరిజన మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూడా కృష్ణారావు కొయ్యూరు మండలంలో బుధవారం విస్తృతంగా పర్యటించారు. అడ్డాకుల పంచాయతీ కొత్తూరు గ్రామంను సందర్శించి అక్కడ కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న 12 మంది కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను రెండు సంవత్సరాల నుంచి పని చేయకపోయినా కనీసం ప్రభుత్వ అధికారులు స్పందించడం లేదన్నారు. అలాగే డేగలపాలెం కొత్తవీధి గ్రామంలో కరెంట్ లేక ఇబ్బంది పడుతున్న 12 కుటుంబాలు జీవనం సాగిస్తూ రెండు సంవత్సరాలు అయినా కరెంట్ సదుపాయం లేని పరిస్థితి ఉందన్నారు. రత్నంపేట గ్రామంలో తాగునీటి సదుపాయం లేక ఇబ్బంది పడుతున్న కుటుంబాలను సందర్శించారు.

# లబ్ధిదారులకు పెంచిన పింఛన్లు అందజేత



గాజువాక (విజయభాను న్యూస్) : 87వ వార్డ్ పరిధి కణితి లో గల ఈసేవ గ్రౌండ్ లో పెంచిన పెన్షన్ కానుక 2500,కొత్త పెన్షన్ లు లబ్ధిదారులకు అందజేశారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొని సీఎం జగన్ మోహన్ రెడ్డి పటానికి పాలాభిషేకం చేసి అనంతరం లబ్ధిదారులకు పింఛన్ అందచేశారు. ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట మేరకు అవ్వ తాతలకు అక్క చెల్లమ్మ లకు ఇస్తున్న పెన్షన్ ఇకపై 2500 రూపాయలు పెంచిన సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆయన చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని అన్నారు. ఈకార్యక్రమంలో పాల్గొన్నవారు ఏపిడిఓ రజని, వార్డ్ వైస్సార్సీపీ ఇంచార్జ్ కోమటి శ్రీనివాస్, 87 వ వార్డ్ వైస్సార్సీపీ సీనియర్ నాయకులు ప్రగడ వేణుబాబు, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, బొడ్డ గోవిందా, సిహెచ్ వి రమణ,ఎన్నటి రమణ, బోండా గోవింద రాజులు, బి.తిలక్ రాజు, జె. ఈశ్వర్రావు, బ్రాహ్మం, ఎస్.గణపతి, సీతారామరాజు, హరీష్ వర్మ, సీఈఓ భాను, ఆర్‌పిలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్ లు అధికసంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి లో యువజన సంఘాల పాత్ర చాల విలువైనది

## పాడేరు మండల మాజీ ఎంపీపీ ఎస్.వి.రమణ




పాడేరు (విజయభాను న్యూస్) : భారత ప్రభుత్వం కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర విశాఖపట్నం వారి సహకారంతో స్మార్ట్ యోజన వెల్ఫేర్ సొసైటీ గౌరవ అధ్యక్షులు ఐ.సుధాకర్ వారి నిర్వహణలో యూత్ క్లబ్ డెవలప్మెంట్ క్యాంపెయిన్ ( వైసిడిసి అనే కార్యక్రమంలో పాడేరు మండలంలో గిరిజన భవన్ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పాడేరు మండల మాజీ ఎంపీపీ ఎస్. వి రమణ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి లో యువజన సంఘాల పాత్ర చాల విలువైనది అని తెలియజేశారు. ప్రతి గ్రామంలో యువతీ యువకులు తమ గ్రామంలో ఒక సంఘం గా ఏర్పడి గ్రామంలో ప్రభుత్వ మరియు ప్రభుత్వేతర సంస్థల సహకారంతో గ్రామాభివృద్ధి కి తోడ్పడాలని కోరారు.నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన సమన్వయ అధికారి శ్రీ.జి. మహేశ్వరరావు గారు మాట్లాడుతూ విశాఖ జిల్లాలోని 7 బ్లాకు ల్లో ఈ వై సి డి సి కార్యక్రమం నిర్వహిస్తున్నాం అని ప్రతి గ్రామంలో ఉన్న యువజన సంఘాలు మరియు మహిళా మండళ్లు ను గుర్తించి వారిని ప్రోత్సహించే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, యువజన సంఘాలు లేని గ్రామాలలో, నెహ్రూ యువ కేంద్రం వాలంటీర్లు ద్వారా యువ జన సంఘాల ఏర్పాటు కై కృషి చేస్తుంది అని తెలిపారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మదర్ కళాశాల ప్రిన్సిపాల్ గారు మాట్లాడుతూ దేశానికి యువతే వెన్నుముక అని ఒక ప్రాంతం కానీ, ఒక దేశం కానీ అభివృద్ధి చెందాలి అంటే యువతనే ముఖ్య పాత్ర వహిస్తుంది అని తెలిపారు.స్మార్ట్ విలేజ్ ఏజన్సీ ఇంఛార్జి. శ్రీ చెండా అయ్యప్ప గారు మాట్లాడుతూ ఈ 11 మండలాల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు తమ సిబ్బంది ద్వారా నిర్వహిస్తున్నాం అని, గ్రామాలకు మౌలిక సదుపాయాలు లో గిరిజన గ్రామాలలో విద్య, వైద్యం, వ్యవసాయం, పర్యావరణం మరియు పారిశుధ్య కార్యక్రమాలు, మహిళలకు స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమములు నిర్వహిస్తున్నాం అని తెలిపారు.గిరిజన యువత లో చాల మంది క్రీడా రంగం లో ఉత్సాహం కలిగి ఉన్నారని, క్రీడల్లో గిరిజన యువత రాణించి తమ ప్రాంతానికి మరియు రాష్ట్రానికి పేరు ప్రతిష్టలు తేవాలని కోరారు.స్మార్ట్ విలేజ్ మండల ఇంఛార్జి ఎస్, గంగాధర్ గారు మన గిరిజన గ్రామాలలో ఉన్న యువత శారీరకంగా చాల దృఢమైన వ్యక్తిత్వం గలవారని ప్రతి ఒక్క యువకుడు తమ గ్రామంలో సేవ చేయాలి అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువత కు ఎన్నో నిధులు ఇస్తున్నారని, అదే విధంగా 11 గిరిజన మండలాల్లో యువత చదువు మరియు క్రీడల పరంగా ఎంతో అభివృద్ధి చెందాలని కోరారు.ఈ కార్యక్రమం లో స్మార్ట్ యోజన వెల్ఫేర్ సొసైటీ స్టాక్ ఇంఛార్జి పి. సత్తిబాబు, సూర్యనారాయణ, జ్యోతి బాబు ఎం వై సి వాలంటీర్ల, అజయ్, అచ్యుత్, మరియు యువజన సంఘాలు, గ్రామ యువత పాల్గొన్నారు.

# వాడివేడిగా జరిగిన గుమ్మకోట పంచాయతీ గ్రామసభ




అనంతగిరి (విజయభాను న్యూస్) : ముండలంలోని గుమ్మకోట పంచాయతీలో జరిగిన గ్రామ సభ సమావేశం వాడిగా వేడిగాజరిగింది సమస్యల ప్రజలు,జ అడిగిన ప్రశ్నలకు పరిస్కారం అయ్యేవిదంగా చర్యలు తీసుకుంటామని హామీలు ఇస్తూ తీర్మానాలు చేస్తున్నట్లు తెలిపారు ముఖ్యంగా ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి చర్చ జరిగింది తరువాత పంచాయతీ లో ఇసుక దందా ప్రయివేటు కట్టడాలకు ఇసుక రాయి తరలిస్తున్నారని అలాగే గ్రామాల్లో ప్రభుత్వ భూముల్లో మట్టిని తరలిస్తున్నారని అక్రమ నిర్మాలనుఅరికట్టాలనూ ఏకైక గ్రామకంఠము భూములు ఆక్రమణ జరుగుతుందని విపరీతంగా ఇసుక, రాయి,ధరలు, పెరుగుతున్నాయని దానికి కారణం ప్రయివేటు వ్యక్తులు ధరలు పెంచుకు పోతున్నారని ఇదే జరిగితే సహజవనరులు మొత్తం నాశనం అవుతాయని సామాన్యులు ఇల్లు కట్టుకోవాలంటే సాధ్యం కాదని ఇలాంటి పరిస్థిని అరికట్టవలసిన బాధ్యత అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు పై ఉందని అలాగే ఎంతసేపు సంక్షేమం కోసం తప్ప మిగిలిన అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడం లేదని అధికారులను, ప్రజాప్రతినిధుల ను నిలదీయడం జరిగింది ఆలాగే, పంచాయతీలో నాటుసారా, మడ్డి కళ్ళు వండుతున్నట్లు కథనాలు వస్తున్నాయని ఇకనైనా అరికట్టాలని మహిళా పోలీస్ హెచ్చరించడం జరిగింది అలాగే సంకుపర్తి రోడ్డు కి సంభందించి ఫారెస్ట్ భూమి సుమారు పది ఎకరాలు కలుస్తుంది అని దానికి ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ భూమి దుండవలస లో ఇవ్వడం జరుగుతుందని అధికారులు చెప్పుకొచ్చారు చివరిగా సర్పంచ్ పాగి అప్పారావు మాట్లాడుతూ ప్రతీ విషయంలో కూడా ఖచ్చితంగా పరిస్కారం అయ్యే విధంగా చూద్దామని దానికి మీ అందరి సహకారం అవసరమని ప్రస్తుతం ప్రభుత్వం దగ్గర నిధులు లేనప్పటికీ నాకున్న మంచితనం తో కొంతమంది దాతలను కలిసి దుండవలస రోడ్డు గుమ్మకోట టు భీమవరం సీసీ రోడ్డుకి ఇరువైపులా మట్టి గ్రావెల్ అలాగే భీమవరం అంగన్వాడీ మరమ్మతులు చేయించానని ఇక పై వీలైనంత ఎక్కువ పనులు చేద్దామని చెప్పుకొచ్చారు. ఈ సమావేశంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కొర్ర సూర్యనారాయణ పంచాయతీ సెక్రయిటర్ కార్యదర్శి రమణ విఆర్వో కోటిబాబు తెలుగుదేశం నాయకులు అప్పలస్వామి వార్డ్ మెంబర్లు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు ప్రజలు పాల్గొనడం జరిగింది.

# వైకాపా పాలనలో రాష్ట్రం మళ్లీ కోలుకోలేని విధంగా దెబ్బతీశారు : చంద్రబాబు ఆరోపణ

బాగుపడాలంటే వైకాపా గ్రహణం వీడాలన్నారు. తెదేపాకు ఈ ఏడాది ఎంతో కీలకమని.. ఏం చేసినా ఈ ఏడాదే చేయాలని చంద్రబాబు అన్నారు. స్థానిక నేతల దోపిడీని స్థానిక నేతలే ఎండగట్టాలని దిశానిర్దేశం చేశారు. మనం చేసేది రాజకీయ యుద్ధమే తప్ప.. భౌతిక యుద్ధం కాదని చెప్పారు. నియోజకవర్గ స్థాయిలో జరిగే తప్పిదాలపై పోరాడకుంటే లాభముండ దన్నారు.

# టీడీపీ కార్యకర్తలు నాయకులు ఎన్ని ఇబ్బందులనైన ఎదుర్కోవాలి

## - మీ త్యాగం తెగువ మర్చిపోలేనిది

## - టీడీపీ ముఖ్య నాయకుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు



అమరావతి(విజయభాను న్యూస్) : ఏపీ టీడీపీ రాష్ట్ర స్థాయి సమావేశం లో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో రాష్ట్ర తెలుగు దేశం పార్టీ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేసుకోవడం ఆనందదాయకమన్నారు. రెండున్నరేళ్లల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఎన్ని సమస్యలు, ఇబ్బందులు వచ్చినా ధైర్యంగా ఎదుర్కొని రేపు అధికారంలోకి రావడానికి కృషి చేస్తున్నారు. మీ త్యాగం, తెగువ మర్చిపోలేనిది. మార్చి 29 నాటికి తెలుగుదేశం పార్టీ పెట్టి 40 ఏళ్లు పూర్తి అవుతుంది. అధికారం, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజలకు న్యాయం చేయడమే పరమావధిగా భావించి పని చేశాం. అధికారంలో ఉన్నప్పుడు పేదరికాన్ని నిర్మూలన దిశగా పని చేశాం. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజా సమస్యల పట్ల ఉద్యమాలు చేశాం.

దేశంలో మొట్ట మొదటిసారిగా దుర్మార్గమైన ముఖ్యమంత్రి, దోపిడీ ప్రభుత్వం రాష్ట్రంలో రావడం ధౌర్భాగ్యం. తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని లక్ష కోట్లు అవినీతికి పాల్పడి 16 నెలలు జైల్లో ఉన్నాడని తెలిసినా ప్రజలు 151 సీట్లు ఇచ్చి గెలిపించారు. ఇన్ని సీట్లు వచ్చాయి కాబట్టి పరిపాలన బాగా చేస్తారని అందరూ భావించారు. కాని రెండున్నరేళ్లుగా ఆయన చెప్పిన మాటలకు చేస్తున్న చేతలకు సంబంధం లేదు. రాష్ట్రంలో నేను, నా రాజకీయ పార్టీ తప్పా మరొకరు, మరో పార్టీ ఉండకూడదని జగన్ రెడ్డి భావించి ప్రతిపక్ష నాయకులపై దాడులు చేయించారు.

తెలుగుదేశం పార్టీని అణచివేసేందుకు ప్రయత్నించారు. కాని తెలుగుదేశం పార్టీ వైసీపీలా గాలికి పుట్టిన పార్టీ కాదు. తెలుగుదేశం పార్టీ అంటే శ్రామికల చెమట్లోంచి, పేదల అభ్యున్నతి కోసం పుట్టిన పార్టీ. ఈ పార్టీని నాశనం చేయడం, ఇబ్బంది పెట్టడం నీ వల్ల, నీతండ్రి, నీముత్తాత వల్ల కాదని హెచ్చరిస్తున్నాం. సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని మా ఆస్తులు తాకట్లు పెట్టి అభివృద్ధి చేశాం. కాని జగన్ రెడ్డి కక్షపూరితంగా బిల్లులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేశారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలపై ప్రలోభాలకు గురి చేసినా, ఆస్తులు ధ్వంసం చేసినా, కేసులు పెట్టినా లొంగ లేదు. వీళ్లు మొండి వాళ్లని గ్రహించి చివరకు ఒక ప్రతిపక్ష పార్టీ నాయకుడి ఇంటిపై దాడి చేయడం జగన్ రెడ్డికి సిగ్గనిపించడం లేదా? చంద్రబాబు నాయుడు గారిని ఇబ్బందులకు గురి చేయాలని తప్పులను ఎత్తి చూపాలని ప్రయత్నించి భంగపడ్డారు. జగన్ రెడ్డి జీవితాంతం తపస్సు చేసినా చంద్రబాబుపై వెల్లిత్తి చూపించలేవు. ఫైబర్ గ్రిడ్ లో అవినీతి జరిగిందంటూ తప్పుడు కథనాలు అల్లారు.

టీడీపీ హయాంలో విద్యార్థులు, యువత భవిష్యత్ కోసం డిజైన్ టెక్, స్కిల్ డవలప్ మెంట్, సీమన్స్ కలిసి రూ.3,300 కోట్లతో ఒక ప్రాజెక్టును 40 సెంటర్లల్లో ఏర్పాటు చేశాం. అందులో 10 శాతం రాష్ట్ర ప్రభుత్వానిది, 90 శాతం సీమెన్స్ ది. దిక్కుమాలిన ముఖ్యమంత్రి రెండున్నరేళ్లల్లో ఇటువంటి ప్రాజెక్టు ఒక్కటైనా తెచ్చారు. 40 సెంటర్లలో ఐటెమ్స్ ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం వాటా కింద రూ.370 కోట్లు విడుదల చేసింది. అందులో రూ.250 కోట్లు చంద్రబాబు నాయుడుతో పాటు ఆయన అనుయాయులు తినేశారని జగన్ రెడ్డి అబద్దపు ప్రచారం చేశారు. ఒక ప్రైవేట్ యాడింగ్ కంపెనీ ద్వారా ఆడిట్ చేసించి, ఒక్క ఐటెమ్ కూడా స్కిల్ డవలప్ మెంట్ సెంటర్లకు వెళ్లలేకపోయినా డబ్బులు చెల్లించారని సీఐడీ తో తప్పుడు కేసులు పెట్టారు. ఈ డబ్బంతా మాకు దొరికింది, సింగపూర్ కు వెళ్లిందని సాక్షిలో నేడు అబద్దపు రాతలు రాయించారు. 40 సెంటర్లలో ఒక ఐటెమ్స్ రాలేదని అంటున్నారు కాని నిజంగా మీ అధికారులు ఎక్కడైనా వెరిఫికేషన్ చేశారా? ఎక్కడో కాదు ఇడుపుల పాయలోని త్రిబుల్ ఐటీలో సీమెన్స్ పెట్టిన వస్తువులన్ని ఉన్నాయో లేదో వెరిఫై చేసేందుకు నాతో నువ్వు వస్తావా జగన్ రెడ్డి. అక్కడ ఐటెమ్స్ లేకపోతే నువ్వు చెప్పిన శిక్షకు మేము సిద్దపడతాం. ఐటెమ్స్ ఉంటే మేము చెప్పిన శిక్షకు నువ్వు సిద్దపడతావా? అన్ని ఐటమ్స్ వచ్చినట్లుగా కాలేజీ యాజమాన్యం వాళ్లు ఒక లెటర్ కూడా ఇచ్చారు. కాని జగన్ రెడ్డి మాత్రం ఎక్కడా ఐటెమ్స్ లేవని చెప్పమని ఫోరన్ సిక్ వాళ్లకు మాయ మాటలు చెప్పారు.

టీడీపీ హయాంలో ఐటెమ్స్ కాలేజీలకు అందాయో లేదో వెరిఫై చేసేందుకు 16 మంది ఐఏఎస్ అధికారంలోకి కమిటీ కూడా వేశాం. అందులో ఒక సామాన్యమైన వ్యక్తి, రాష్ట్రానికి మేలు చేద్దామని గంటా సుబ్బారావు వస్తే నేడు ఆయనపై కేసు పెట్టారు. లక్ష్మీనారాయణపై కేసులు పెట్టి అరెస్ట్ చేసే ప్రయత్నం చేశారు. గత 5 రోజుల నుంచి డిజైన్ టెక్ వారిపై థర్డ్ డిగ్రీని ప్రయోగించి ఇందులో చంద్రబాబు నాయుడు గారు ఉన్నారని చెప్పమని తీవ్రంగా ఒత్తిడి తెస్తున్నారు. ఆయన పేరు చెబితే మీకు డబ్బులు ఇస్తాం. మీకు రెడ్ కార్పెట్ వేసి సాధరంగా పంపిస్తామని సాక్షి మేనేజర్, ఈ దొంగలు ప్రయత్నిస్తున్నారు.

రెండున్నరేళ్లుగా రాష్ట్రం అన్ని రంగాల్లో కుంటుబడింది. మోసకారి సంక్షేమం. అమరావతి, పోలవరం ప్రాజెక్టులను చంపేశారు. ఇరిగేషన్ కు పైసా ఖర్చు చేయలేదు. ధరలు ఆకాశానంటున్నాయి. రోడ్లు అద్వానంగా మారాయి, ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నా జగన్ రెడ్డికి పట్టదు. చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు ఢిల్లీ వెళ్లి సాలువాలు కప్పి వస్తున్నారని జగన్ రెడ్డి, బుగ్గన రెడ్డిలు అవహేళన చేశారు. కాని వాళ్లు రెండున్నరేళ్లుగా చేసింది ఏంటి? ఢిల్లీ వెళ్లి సాలువాలు కప్పి వెంకటేశ్వరస్వామి ఫోటోలు ఇచ్చి కేసుల నుంచి రక్షించమని కోరుకుంటున్నారు.

ఏడాదికి 5 లక్షల ఇళ్లు కడతామని మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చి ఇంత వరకు ఒక్క ఇల్లు కట్టలేదు. గతంలో కట్టిన ఇళ్లకు ఓటిఎస్ పేరుతో పేదల మెడలకు ఉరితాళ్లు వేస్తున్నారు. దీనిపై ప్రజలను చైతన్యంవంతులుగా చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. ఎప్పుడు ఎన్నికలు వచ్చిన టీడీపీ అధికారంలోకి రావడం, చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి కావడం రాష్ట్రానికి ఆవశ్యకం. అందుకే మేథావులు, విద్యావంతులు కదలి రండి రాష్ట్రానికి బాగుచేసుకుందామని తెలుగుదేశం పార్టీ పిలుపునిస్తుంది. ఇప్పటికే దాదాపు అన్ని కమిటీలు వేసుకున్నాం. ఈ నెలలోనే సభ్యత నమోదు ప్రారంభించబోతున్నాం. ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలని అందరిని కోరుతున్నాం అని తెలియజేశారు.

# విశాఖలో రోటరీ క్లబ్ ఆఫ్ వైజాగ్ నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గోన్న 200 సిబ్బంది

## - అతిరధ మహారధలు సమక్షంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన

## - రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన వైసీపీ నాయకులు ద్రోణంరాజు శ్రీవాత్సవ్




ద్వారకానగర్ (విజయభాను న్యూస్) : కరోనా కల్లోల్లం,ఒమిక్రాన్ విస్తరణ నేపద్యంలో పలు స్వచ్చంధ సంస్థలు సామాజిక భాద్యతలో ఆరోగ్యపరంగా సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ముందుకు వస్తున్నారు.ఆరోగ్య సమతుల్యత కొల్పోతున్న తరుణంలో విశాఖలో రక్తనిది నిల్వలను పెంచేందుకు తన వంతు సేవలను అందించేందుకు రోటరీ క్లబ్ ఆఫ్ వైజాగ్, వి.ఆర్.ఏ.సీ.టీ.డబ్ల్యు అసోసియేషన్ రెండు సంయుక్తంగా ముందుకు వచ్చాయి.విశాఖనగర పరిది ద్వారకానగర్ 5వ లైన్ వద్ద ఉన్న ఎయిర్ ఎన్ గ్యాస్ కంట్రోల్స్ కార్యాలయంలో మహారక్తదాన శిభిరాన్ని నిర్వహించారు.ఈ శిభిరాన్ని వైసీపీ నాయకులు ద్రోణంరాజు శ్రీవాత్సవ్ పాల్గోని ప్రారంభించారు. ఈ శిభిరంలో 200కిపైగా పాల్గోని రక్తదానం చేశారు.ఎయిర్ ఎన్ గ్యాస్ కంట్రోల్స్ అధినేత ఎండి.యాసీన్,టెస్ట్ ఫ్రెండ్స్ వాక్కెర్స్ అసోసియేషన్ రైల్వే న్యూ కాలనీ ప్రెసిడెంట్ పరశయ్య పాల్గోని విజయవంతం చేశారు. అనంతరం వైసీపీ నాయకులు ద్రోణంరాజు శ్రీవాత్సవ్ మాట్లాడుతూ రోటరీ క్లబ్ వైజాగ్ ప్రతినిదులు చేపట్టిన సేవా కార్యక్రమాలను అభినందించారు.అద్యక్షులు దుర్గారావు సేవ కార్యక్రమాలు నిర్వహించడంలో ముందస్తులో ఉంటారని చెప్పారు.రోటరీ క్లబ్ చేపడుతున్న కార్యక్రమాలే క్షేత్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపు సాదించేందుకు దోహదపడు తున్నాయని తెలిపారు.అదే విదంగా VRACTW అసోసియేషన్ సభ్యులు ఈ సేవా కార్యక్రమాల ద్వారా అందిస్తున్న సేవలను కొనియాడారు.ముఖ్యంగా కరోనా కారణంగా ఆర్ధికంగా ఇబ్బందులు ఎదుర్కోంటున్న పరిస్థితిలోనూ సిబ్బందిని ఆదుకొవడంపై హర్షం వ్యక్తం చేశారు.

అదే విదంగా ప్రభుత్వం కూడా తమను ఆదుకోవాలని అసోసియేషన్ సభ్యులు వైసీపీ నాయకులు ద్రోణంరాజు శ్రీవాత్సవ్ కు విన్నవించుకుంటూ వినతి పత్రాన్ని అందించారు.దీనిపై సానుకూలంగా స్పందించిన ఆయన ప్రభుత్వ పరంగా సహాయ సహకారాలు అందించేలా తన వంతు కృషిని అందిస్తామని హామీ ఇచ్చారు.మరోవైపు వైసీపీ నాయకులు ద్రోణంరాజు శ్రీవాత్సవ్ కూడా అసోసియేషన్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు.

ఈ కార్యక్రమం లో...

రోటరీ క్లబు చైర్మన్ జి ఏస్ రాజు .టి డి పి పార్లమేంట్ వాణిజ్య విభాగం ప్రేసిడేంట్ మోల్లేటి వీరా కుమార స్వామి మరియు ఏసి టేక్నిషనులు పాల్గోన్నారు.

# విజ్ఞాన, విహారయాత్ర ఆనందం, ఉత్సాహం కలిగించాయి

## - ఉన్నత చదువులు కోసం ఆంధ్ర యూనివర్సిటీ కి వస్తామని తెలిపిన విద్యార్థినిలు

## - ముందడుగు కార్యక్రమంలో భాగంగా గిరిజన విద్యార్థినిలు విజ్ఞాన విహార యాత్ర రెండవ రోజు కొనసాగింది





విశాఖపట్నం రూరల్ (విజయభాను న్యూస్) : విశాఖపట్నం జిల్లా ఎస్పీ బొడ్డేపల్లి కృష్ణారావు ఐపీఎస్ ముందడుగు కార్యక్రమం ద్వారా మావోయిస్టు ప్రభావిత ప్రాంతం అయినా పెదబయలు, ముంచంగిపుట్టు మండలానికి చెందిన ఏకలవ్య ఆశ్రమ పాఠశాలలో 10తరగతి చదువుతున్న (37 మంది) విద్యార్థినిలు, టీచర్ల ముగ్గురూ, ఎస్ఐ పెదబయలు మనోజ్ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు విశాఖ నగరంలో సందర్శనీయ స్థలాలను చూసేందుకు ఆర్మ్యాడు రిజర్వ్ కైలాసగిరికి విచ్చేసిన విషయం తెలిసిందే. . ఈరోజు విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్, కైలాసగిరి, ఐ ఎన్ ఎస్ కురుసుర సబ్ మెరైన్, టు.యు. 142 ఎయిర్ క్రాఫ్ట్ మ్యూజియం లను తిలకించారు.

కైలాసగిరిలో జరిగిన ముగింపు కార్యక్రమంలో డిఎస్పీ ఏ.వెంకటరావు తో మాట్లాడుతూ ముందుగా అందరికి అభినందనలు తెలియజేసి, మీరందరు





ఆకాంక్షిస్తున్నట్లు తెలియజేశారు. విద్యార్థిని కె.హిమభిందు, సంజనా ప్రియ మాట్లాడుతూ విశాఖ నగరంలోని సందర్శనీయ స్థలాలు చూపిస్తున్నందుకు ఎంతో ఉత్సాహం చూపించి పోలీస్ శాఖ కు కృతజ్ఞతలు తెలిపారు. పెదబయలు మండలం దాటి ఇతర ప్రాంతాలకు వెళ్ళేది చాలా తక్కువని, అలాంటిది విశాఖపట్నం జిల్లా పోలీసు వారు విహార యాత్ర కు తీసుకొచ్చి చూపించడం చాలా ఆనందంగా ఉందని సంతోషం వెల్లబుచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ లు మురళీధర్, రామకృష్ణ రావు, అరవింద్ కిషోర్, ఎస్సైలు సత్యనారాయణ, పెదబయలు ఎస్ ఐ మనోజ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన వైఎస్ఆర్ కప్ పూల్ ఫైనల్ పోటీలు

**- రెండవ రోజు మెదటి మ్యాచ్ ను ప్రారంభించిన వీకే పిసిపిఐఆర్ (యుడిఏ) చైర్ పర్సన్ చొక్కాకుల లక్ష్మీ వెంకటరావు**

**- బంతితో మ్యాజిక్ చేసిన ఎస్వీఎల్ఎన్ టీం ఆటగాడు ఎం.సాయి కుమార్**

**- నేటి నుండి సూపర్ నాకౌట్ మ్యాచ్ లు**







విశాఖపట్నం (విజయభాను న్యూస్) : పూల్ ఫైనల్ కి చేరుకున్న 12 జట్ల మధ్య రెండు రోజులుగా పోర్టు స్టేడియంలో జరుగుతున్న మ్యాచ్ లు బుదవారంతో విజయవంతంగా ముగిశాయి. బుధవారం గాజువాక పూల్ కి సంబందించి శ్రీ పెంటమాంబ 74/1 మరియు 64 వారియర్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ తో పూల్ ఫైనల్ దశ విజయవంతంగా ముగిసింది. తూర్పు, ఉత్తర, పశ్చిమ, దక్షిణ, గాజువాక, సబ్ అర్బన్, ఒక్కోటీం నుంచి రెండు టీంలు పూల్ ఫైనల్ కి చుకున్నాయి.ఉదయం 9 గంటలకు ప్రారంభమైన మెదటి మ్యాచ్ నార్త్ పూల్ కి సంబందించి సింగమాంబ11 జుబేర్ న్యూకాలనీ జట్ల మద్య జరిగింది. మెదట బ్యాంటింగ్ చేసిన సింగమాంబ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 97 పరుగులు చేసింది. మహేష్ 31 బంతుల్లో 51 రన్స్ చేసి టీంకు గౌరవ ప్రధమైన స్కోరును అందించాడు. అనంతరం బరిలోకి దిగిన జుబేర్ న్యూకోలనీ 11 టీం కేవలం 7 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 98 పరుగులు చేసి విజయంసాధించింది. జుబేర్ న్యూకాలనీ టీం ఆటగాడు సాగర్ 24 బంతుల్లో 50 రన్స్ చేసినందుకు గాను అతనికి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. అనంతరం వెస్ట్ పూల్ లో ఫైనల్ కు చేరుకున్న ఎస్వీఎల్ ఎన్ టీం మరియు పిఆర్ ఎన్ ఏడి టీం ల మద్య ఉదయం 11గంటలకు మ్యాచ్ జరిగింది. మెదట బ్యాంటింగ్ చేసిన ఎస్ వి ఎల్ ఎన్ టీం నిర్ణీయ పది ఓవర్లలో ఏడు వికెట్లు నష్టానికి 114 పరుగులు చేసింది. 12 బంతుల్లో 5 సిక్స్ లతో 38 పరుగులు సాదించిన అఖిల్ టాప్ స్కోరర్ గా నిలిచాడు. అనంతరం బ్యాటింగ్ కు దిగిన పిఆర్ ఎన్ ఎ డి టీం 10 ఓవర్లలో 9 వికెట్ల నష్టపోయి 73 పరుగులు మాత్రమే చేసి ఓటమి చెందింది. ఎస్ వి ఎల్ ఎన్ టీం బౌలర్ ఎం సాయి కుమార్ బంతితో మ్యాజిక్ చేసి రెండు ఓవర్లలో 5 రన్స్ మాత్రమే ఇచ్చి 5 వికెట్లు పడగొట్టి ఒంటిచేత్తో టీంకు విజయాన్ని అందించాడు. సాయి కుమార్ ప్రదర్శన పోర్ట్ స్టేడియంలో ఇప్పటి వరకు జరిగిన బౌలింగ్ ప్రదర్శనలో అత్యుత్యమ ప్రదర్శన. సాయి బౌలింగ్ ధాటికి ప్రత్యర్ధి ప్రత్యర్ధి పిఆర్ ఎన్ఏడి టీం తక్కువ



పరగులకే కుప్పకూలిపోయింది. 41 పరుగుల తేడాతో ఎన్ వి ఎల్ ఎన్ టీం విజయం సాధించింది. చివరిగా గాజువాక పూల్ కి సంబందించి శ్రీ పెంటమాంబ 74/1 మరియు 64 వారియర్స్ జట్ల మధ్య జరిగింది. మెదట బ్యాటింగ్ చేసిన 64 వారియర్స్ జట్టు నిర్ణీయ 10 ఓవర్లలో 5 నష్టానికి 99 పరుగులు సాదించింది. అనంతరం బ్యాంటింగ్ కు దిగిన శ్రీ పెంటమాంబ జట్టు 10 ఓవర్లలో 5 నష్టపోయి 84 పరుగులు చేసి 15 పరుగుల తేడాతో ఓటమి చెందింది. 7 సిక్స్ లతో 31 బంతుల్లో 56 పరుగలు చేసిన 64 వారియర్స్ ఆటగాడు క్రిష్ణకాంత్ కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు వరించింది. రెండవ రోజు పూల్ ఫైనల్ మెదటి మ్యాచ్ కు విశాఖపట్నం-కాకినాడ పెట్రోకారిడార్ చైర్ పర్సన్ చొక్కాకుల లక్ష్మీ వెంకటరావు టాస్ వేశారు. రెండవ మ్యాచ్ కు జివిఎంసి ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు టాస్ వేయగా చివరి మ్యాచ్ కు గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి మ్యాన్ ఆఫ ద మ్యాచ్ అవార్డు అందజేసారు. ఇప్పటివరకు జరిగిన మ్యాచ్ లలోఈస్ట్ పూల్ ఫైనల్ విజేతగా మద్దెలపాలెం11, నార్త్ పూల్ ఫైనల్ విజేతగా జుబేర్ న్యూకోలనీ, వెస్ట్ పూల్ ఫైనల్ విజేతగా ఎస్ వి ఎల్ ఏన్ -11, సౌత్ పూల్ ఫైనల్ విజేతగా అశోక్ వారియర్స్, సబ్ అర్బన్ పూల్ ఫైనల్ విజేతగా అనకాపల్లి టీం, గాజువాక టీం నుంచి 64వారియర్స్ టీంలు నిలిచాయి. ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు, కార్పొరేటర్లు పివి సురేష్, ఉషశ్రీ, మిలీనియం శ్రీధర్ రెడ్డి, ఎంపీ విజయసాయి రెడ్డి ఓఎస్డీ గోవింద రెడ్డి, కార్పొరేటర్లు కటారి అనిల్ కుమార్ రాజు,సాడి పద్మా రెడ్డి, కంపా హనోక్, అల్లు శంకర్, , ఆళ్ల లీలావతి, శశికళ, వైకాపా నాయకులు తిప్పల దేవన్ రెడ్డి, మొల్లి చిన్నా యాదవ్, దొడ్డి కిరణ్, పేడాడ రమణి కుమారి, నిర్వాహక బృందం సభ్యులు ప్రొఫెసర్ విజయ్ మోహన్, డాక్టర్ పల్లవి, ప్రొఫెసర్ స్టీఫెన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.







## ఆల్ ఇండియాలో 6వర్యాంక్ సాధించిన అవినాష్



శ్రీకాకుళం(విజయభాను న్యూస్) : సెంట్రల్ ఆర్మ్ డ్ పోలీసు ఫోర్స్ అసిస్టెంట్ కమాండెంట్ పరీక్ష-2020లో ఆల్ ఇండియాలో 6వ ర్యాంక్ ను కంచరాన అవినాష్ (23)సాధించారు. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన ఈ పరీక్షలో 6వ ర్యాంక్ సాధించిన అవినాష్ శ్రీకాకుళం పట్టానికి చెందిన వారు. వజ్రపుకొత్తూరు మండలం ఉండ్రకుడియా సొంత గ్రామం అయినప్పటికీ తల్లి అరుణ కుమారి దిశా పోలీసు స్టేషన్ లో ఎఎస్ఐగా పనిచేస్తున్నారు. పట్టణంలోని తిలక్ నగర్ కాలనీ నివాసం ఉంటున్నారు.తండ్రి కంచరాన శ్రీనివాసరావు. మంగళ వారం విడుదల చేసిన సి.ఎ.పి.ఎఫ్ పరీక్షలలో అవినాష్ 6వ ర్యాంకు సాధించడం పట్ల తల్లిదండ్రులు, బంధువులు, స్నేహితులు అభినందించారు. ఈ నెల 7వ తేదీ నుండి జరగనున్న యు.పి.ఎస్సీ మెయిన్స్ రాయనున్నారు. అవినాష్ ఎల్.కె.జి. నుండి 10వ తరగతి వరకు శ్రీకాకుళం సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాలలో విధ్యను అభ్యసించారు. విశాఖపట్నం శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుకున్నారు. కాలికట్ (కేరళ)లో ఎన్.ఐ.టి లో బి.టెక్ పూర్తి చేశారు. శ్రీకాకుళం జిల్లా నుండి అఖిల భారత స్థాయిలో పలువురు అభ్యర్థులు విజేతలుగా నిలుస్తుండటం అభినందనీయం.

## ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు భక్తులకు అనుమతి నిరాకరణ

భద్రాద్రి: భద్రాచలం రాములోరి ఆలయంలో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు భక్తులకు అనుమతి లేదని భద్రాద్రి జిల్లా కలెక్టర్ అనుదీప్ వెల్లడించారు. రాష్ట్రంలో కరోనా, ఒమిక్రాన్ వ్యాప్తి దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఉత్సవాల నిర్వహణలో భాగంగా ఆన్‌లైన్‌లో అమ్మిన టికెట్ల డబ్బులు భక్తులకు తిరిగి చెల్లించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ముక్కోటి ఏకాదశి ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 12న తెప్పోత్సవం, 13న ఉత్తర ద్వారా దర్శనం ఉంటుంది. వేదపండితులు, అర్చుకుల సమక్షంలో ఈ ఉత్సవాలు జరగనున్నాయి.

# రాష్ట్ర అభివృద్ధే అజెండాగా సీఎం ఢిల్లీ టూర్

**- ఏపీ పురోగతికి సహకరించాలని పలువురు మంత్రులను కోరిన సీఎం జగన్**

**- దేశంలో జీతాలు, పింఛన్ల ఖర్చు ఏపీలోనే ఎక్కువ - శ్రీశైలం గేట్ల నిర్వహణ భేష్**

**- 15-18 ఏళ్ల పిల్లల వ్యాక్సినేషన్ లో అగ్రస్థానం ఏపీ**

**- రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి**




న్యూఢిల్లీ /విశాఖపట్నం (విజయభాను న్యూస్) : రాష్ట్ర అభివృద్ధే అజెండాగా సీఎం జగన్ మోహన్ రెడ్డి రెండురోజుల ఢిల్లీ పర్యటన సాగిందని రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి అన్నారు. బుధవారం పలు అంశాలపై విజయసాయిరెడ్డి ట్విట్టర్ వేదికగా స్పందించారు. రాష్ట్రాభివృద్ధికి కీలకమైన పలు పెండింగ్ ప్రాజెక్టులపై ప్రధాని నరేంద్రమోదీతో విస్తృతంగా చర్చించిన సీఎం జగన్ పలువురు కేంద్ర మంత్రులను కలుసుకుని ఏపీ పురోగతికి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారని ఆయన వెల్లడించారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి,ఆయన సోమవారం నాడు ప్రధాని నరేంద్ర మోదీని కలిసిన ఫోటోను ట్విట్టర్ లో పోస్టు చేశారు.

ఉద్యోగుల జీతభత్యాలపై పెద్ద రాష్ట్రాలు, అధిక ఆదాయ రాష్ట్రాల కన్నా ఏపీనే ఎక్కువగా ఖర్చుపెడుతోందని ఆయన అన్నారు. ఈ విషయాన్ని సాక్షాత్తూ కాగ్ నెలవారీ గణాంకాలు వెల్లడించాయని పేర్కొన్నారు. 2021%--%22 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి అక్టోబర్ వరకు వేతనాలు, పెన్షన్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.36,006.11 కోట్లు వెచ్చించిందని చెప్పారు.

శ్రీశైలం ప్రాజెక్టు గేట్ల నిర్వహణ సమర్థవంతంగా ఉందని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన డ్యామ్ సేఫ్టీ రివ్యూ ప్యానల్ ప్రశంసించిందని వెల్లడించారు. డ్యామ్ సేఫ్టీ రివ్యూ ప్యానల్ చైర్మన్ ఏబీ పాండ్య నేతృత్వంలో ప్రాజెక్టును తనిఖీ చేసిన ప్యానెల్.. ప్రాజెక్టు ఆధునికీకరణకు రుణం మంజూరుకు కేంద్రానికి సిఫార్సు చేస్తామని తెలిపిందన్నారు.

18 ఏళ్లు పైబడినవారికి వందశాతం కోవిడ్ వ్యాక్సినేషన్ పూర్తి చేసిన ఏపీ ప్రభుత్వం అదే ఉత్సాహంతో 15-18 ఏళ్ల పిల్లలకు వ్యాక్సినేషన్ లోనూ అగ్రస్థానంలో నిలిచిందన్నారు. తొలి రెండురోజుల్లోనే 39.8శాతం మందికి తొలి డోసు వ్యాక్సిన్ వేసిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైద్యారోగ్య, విద్యా శాఖ సిబ్బందికి ఎంపీ విజయసాయిరెడ్డి అభినందనలు తెలిపారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com